


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 14, మే 2024 | 16 పేజీలు


## ప్రశాంత వాతావరణంలో ముగిసిన

# ఎన్నికలు

## ముగిసిన పోలింగ్ స్వల్పంగా తగ్గిన ఓటింగ్ శాతం



- ఓటర్ల తీర్పు ఈవీయంలో నిక్షిప్తం - జూన్ 4న నిశ్శబ్ద విప్లవానికి తెర

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని 7 నియోజక వర్గాల్లో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది... 2019 పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి 2024లో పోలింగ్ శాతం స్వలంపగా తగ్గింది.. ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. మొదట కొంత మందకొడిగా పోలింగ్ కొనసాగినపాటికి క్రమేపీ పోలింగ్ శాతం పెరిగింది.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోనీ ఏడు నియోజకవర్గాలైన కరీంనగర్, మనకొండూర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల, వేములవాడల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.

2లో...

## మోడల్ పోలింగ్ కేద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి

ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం రోజున జగిత్యాల పట్టణంలోని జిల్లా అటవీ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్, ప్రభుత్వ మహిళా ..

2 లో..




## రాజన్న సిరిసిల్లలో..

### అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు

### ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్, ఎస్పీ దంపతులు

### పోలింగ్ సరళిని పరిశీలించిన బండి సంజయ్

### ఈవీఎంలు, వివిప్యాట్‌లతో రిసెప్షన్ కేంద్రాలకు చేరిన సిబ్బంది

2 లో..



సిరిసిల్ల బ్యూరో, మే 13, ప్రభాతవార్త : రాజన్న సిరిసిల్ల జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి ఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరుగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించగా వెంటనే అధికారులు ఏర్పాటు చేయడంతో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదు, చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్ జిల్లాలోని సిరిసిల్ల నియోజకవర్గం, వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగాయి.



# ప్రశాంత వాతావరణంలో ముగిసిన ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి..

ఈ ఎన్నికల్లో మొదటి సారి ఓటు హక్కు పొందిన యువత ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం. ఎన్నికల్లో ఎక్కువ మంది వచ్చి స్వచ్ఛందంగా ఓట్లు వేయడంతో పండుగ వాతావరణం, జాతరను తలపించింది... పట్టణాల్లో కంటే ఎక్కువగా గ్రామాల్లోనే ఎక్కువ ఓటింగ్ శాతం నమోదైంది. జిల్లా అధికార గణాంకాల మేరకు గత పార్లమెంటు ఎన్నికల్లో 69.52 పోలింగ్ శాతం నమోదు కాగా 2024లో సాయంత్రం 5 గంటలు పోలింగ్ ముగిసే సమయానికి 67.67 శాతం నమోదైంది.... వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు అధికారులు చేశారు.. పోలింగ్ కేంద్రాల నుండి అర్ధరాత్రి స్ట్రాంగ్ రూములకు ఈవీఎంలు చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.

**ఓటర్ల వివరాలు....** పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా ముగిసింది.. పార్లమెంట్ పరిధిలో 2194 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 17,97,150 మంది ఉన్నారు. అందులో పురుషులు 8,77,483, మహిళలు 9,19,565 మంది ఓటర్లు ఉన్నారు. ట్రాన్స్ జెండర్లు 102 మంది, ఓవర్సీస్ ఎలక్టోర్స్ 178, 18 నుంచి 19 సంవత్సరాల మధ్య యువత 46,701 మంది, సర్వీస్ ఎలక్టోర్స్ 1018 మంది ఉన్నారు. ఉదయం ఏడు గంటల నుంచే ఓటు వేసేందుకు ప్రజలు క్యూ కట్టారు. పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకున్నారు. వయో వృద్ధులు, దివ్యాంగులు కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్ ఏర్పాటు చేశారు. వాహన సౌకర్యం కల్పించారు.. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 2194 పోలింగ్ కేంద్రాల్లో బ్యాలెట్ యూనిట్లు 5500, కంట్రోల్ యూనిట్లు 2743, వీవీ ప్యాట్స్‌ను 3077 ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బంది 10,200 మంది విధులు నిర్వర్తించారు. సీపీ అభిషేక్ మోహంతి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 2500 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగింది. సోమవారం అర్ధరాత్రి వరకు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలు కరీంనగర్‌లోని స్ట్రాంగ్ రూములకు చేరుకున్నాయి. పోలింగ్ డే చాలా మంది ఓటర్లు కేవలం సెలవు రోజుగా మాత్రమే పాటిస్తూ, ఓటింగ్‌లో పాల్గొనకపోవడం కొంత నిరాశ కలిగించే అంశం.

**పోలింగ్ సరళి....** ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు పోలింగ్ శాతం 10.01, 9 నుంచి 11 గంటల వరకు 26.14 శాతం, 11 గంటల నుంచి ఒంటిగంట వరకు 45.11 శాతం, ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు 58.24 శాతం, మూడు గంటల నుంచి ఆరు గంటల వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో మొత్తం పోలింగ్ శాతం 67.67 నమోదైంది... అందులో 7 నియోజకవర్గాలకు సంబంధించి సిరిసిల్లలో 75.33, వేములవాడ 74.43, కరీంనగర్ 55.82, చొప్పదండి 70.13, మానకొండూరు 71.11, హుజురాబాద్ 68.67, హుస్నాబాద్‌లో 73.63 పోలింగ్ శాతం నమోదైందని జిల్లా ఎన్నికల అధికారులు వెల్లడించారు.

**గెలుపు పై ధీమా..** మూడు ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నుండి పోటీ చేసిన అభ్యర్థులు గెలుపుపై ఎవరికి వారే ధీమాను వ్యక్తం చేస్తున్నారు.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు నిశ్శబ్ద విప్లవానికి తెర లేపారనే స్పష్టం అవుతోంది... ఈవీఎంలో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పును తెలుసుకోవాలంటే ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే ఇక మరి.

## రాజన్న సిరిసిల్లలో...

మొదటి పేజీ తరువాయి..

ఎలాంటి అల్లర్లు జరుగకుండ పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి దంపతులు శాంతినగర్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే జిల్లా అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్‌లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ దంపతులు పట్టణంలోని గీతనగర్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం నుంచే చాలచోట్ల ఓటర్లు బారులు తీరి తమ ఓట్లను వేయడం కనిపించింది. ఎన్నికలు జరుగుతుండడంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ రుద్రంగి, మానాల తండాలను సందర్శించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. సుమారు 1500 వందల మంది పోలీసు అధికారులు, సిబ్బందితో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. వృద్ధులు, యువకులు, మహిళలు కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతీ, యువకులు ఉత్సాహంగా తమ ఓట్లు వేశారు. కొంత మంది వృద్ధులు వీల్‌చైర్స్‌పై వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,





సాధారణ పరిశీలకులు అమిత్ కటారియాతో పరిశీలించారు. కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. జిల్లాలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మందకొండిగా సాగినప్పటికి మధ్యాహ్నం వరకు పెరిగింది. చాల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన తరువాత సోమవారం రాత్రి వరకు ఈవిఎంలు, వివిప్యాట్‌లతో ఎన్నికల అధికారులు, సిబ్బందితో సిరిసిల్ల, వేములవాడ రిసెప్షన్ కేంద్రాలకు చేరుకున్నారు. మొత్తం మీద జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయనే అంశంపై అన్ని పార్టీల నాయకులు లెక్కల్లో మునిగిపోయారు.

## సామాన్యుడిలా క్యూలైన్‌లో నిల్చోని ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** లోక్ సభ పోలింగ్ సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సామాన్యుడిలా క్యూలైన్‌లో నిలబడి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌లో రంగంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సంఖ్య 79లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగుతుందని, రంగంపల్లిలో పోలింగ్ కేంద్రంలో ఉన్న తన ఓటు హక్కును తాను బాధ్యతగా వచ్చి వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. మనం వేసే ఓటు మనభవిష్యత్‌ను నిర్దేశిస్తుందని, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలలో మనమంతా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



## చిగురుమామిడి మండలంలో ప్రశాంతంగా 77.45శాతం పోలింగ్

ముల్కనూర్, సీతారాంపూర్ గ్రామాల్లో మొరాయించిన ఈవీఎంలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో సోమవారం రోజున జరిగిన పార్లమెంట్ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన మొత్తం 40 కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో పోలింగ్ ప్రశాంతంగా 77.45శాతం జరిగింది. మండల పరిధిలోని పదిహేడు గ్రామాలకు చెందిన 26,195 మంది ఓటర్లు తమ విలువైన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. పదిహేడు గ్రామాల్లో మొత్తం 33,822 మంది ఓటర్లు ఉండగా అందులో కేవలం 26,195 (స్త్రీలు 12,954, పురుషులు 13241) మంది ఓటర్లు మాత్రమే ఓటు వేశారు. చిన్న ముల్కనూర్, సీతారాంపూర్ గ్రామాల్లో ఉదయం పోలింగ్ ప్రారంభం అవగానే గంటల పాటు ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు ఇంటికి వెనుదిరిగారు. అనంతరం ఈవీఎంలు తిరిగి బాగు చేయడంతో ఓటర్లు ఊపిరి పీల్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి రేకొండలో, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్ తన కుటుంబ సభ్యులతో చిగురుమామిడిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కోసం మండలంను మొత్తంగా నాలుగు భాగాలుగా విభజించి ఒక్కో విభాగానికి ఒక్కో మండలస్థాయి అధికారితో బాటు 160 మంది సిబ్బందిని నియమించారు. మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు ముగియడంతో మండల అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాల్ని బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ సందర్శించగా, ప్రశాంత వాతావరణంలో ఓటు వేయాలని, ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



## ఈ గట్టున సార్వత్రిక ఎన్నికలు ఆ గట్టున ఎదురుకాల్పులు

- గడ్చిరోలి ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు నక్సల్స్ మృతి.. ఒక ఏకే 47, కార్బన్ ఇన్సాస్ స్వాధీనం





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్నది.. రాజ్యాంగం అనువనున వెల్లడిస్తూంది. పాలక ప్రభుత్వాల తీరుతెన్నుల వల్ల విప్లవ ఉద్యమాలు పుట్టుకొచ్చి, ఉద్యమం పేరుతో చంపడాలు, చావడాలు కని పెంచిన తల్లిదండ్రులకు కన్నీటి గాథలు మిగల్చడం ఒక పక్కా, పొట్ట కూటి కోసం పోలీస్ ఉద్యోగాలు చేపట్టి, విధి నిర్వాహణలో పాలక ప్రభుత్వాల ఆదేశాలు తూచ తప్పకుండా నిర్వర్తించడంతో, ఆ విధులలో ఎందరో ప్రాణాలు కోల్పోవడం, అటు తల్లిదండ్రులను, భార్య, పిల్లలను అనాథలుగా చేసి, విధి నిర్వాహణలో అసువులు బాయడం, ఇలాంటి సంఘటనలు నిత్యం మన దేశంలో చోటు చేసుకోవడం దురదృష్టకరం. రెండు రోజుల క్రితం చత్తీస్‌ఘడ్, బీజాపూర అడవుల్లో 12మంది నక్సల్స్ మృతి చెందిన సంఘటన మరువక ముందే మరో పక్క తెలంగాణ రాష్ట్రమంతటా సోమవారం సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా పాత కరీంనగర్ జిల్లా, కాళేశ్వరం ఈ గట్టున ఎన్నికలు జరుగుతుండగా, ఆ గట్టున మహారాష్ట్ర, సిర్లావంచ, గడ్చిరోలి అటవి ప్రాంతంలో మావోయిస్టులకు, పోలీసులకు జరిగిన ఎదురుకాల్పులలో, దళకమాండర్ వాసుతో పాటు మరో ఇద్దరు మహిళలు ఎదురుకాల్పులలో మృతి చెందినట్లు గడ్చిరోలి పోలీస్ సూపరిండెంట్ (ఎస్పి) నిలోత్పల్ విలేకరులకు తెలిపారు. గడ్చిరోలి పర్మిలి దళానికి చెందిన పలువురు నక్సలైట్లు భారీ విధ్వంసానికి పాల్పడే లక్ష్యం తో బామ్రాగడ్ తాలూకాలోని, కాట్రంగట్ట సమీపంలోని అడవిలో మకాం వేసినట్లు పోలీసు నిఘా వర్గాలకు పక్కా సమాచారం అందిందని, ఆ వెంటనే సి-60 కమాండోకు చెందిన రెండు బృందాలు ఆ ప్రాంతంలో సోమవారం ఉదయం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో నక్సలైట్లు ఏకదాటిగా కాల్పులకు తెగబడ్డారని, ఆ వెంటనే అప్రమత్తమైన పోలీస్ బలగాలు జరిపిన ఎదురుకాల్పులలో ముగ్గురు నక్సల్స్ మృతి చెందినట్లు ఎస్పి నిలోత్పల్ వెల్లడించారు. కాల్పులు ముగిసిన అనంతరం ఘటన స్థలంలో ఒక మగ, ఇద్దరు మహిళా నక్సలైట్ల మృతదేహాలు పడి ఉన్నట్లు వాటిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన నక్సలైట్లలో పర్మిలిదళం ఇంచార్జి కమాండర్ వాసుగా గుర్తించినట్లు ఎస్పి తెలిపారు. మిగతా ఇద్దరు మహిళల వివరాలు తెలియవల్సి ఉందన్నారు. ఘటన స్థలంలో ఒక ఏకె 47 రైఫిల్, ఒక కార్బన్, ఇన్సాస్ రైఫిల్ నక్సలైట్ సాహిత్యం, ఇతర సామాగ్రి, మూడు కిట్ బ్యాగులు లభించినట్లు ఎస్పి నిలోత్పల్ మీడియాకు వెల్లడించారు. గడ్చిరోలి అటవి ప్రాంతంలో సోమవారం సాయంత్రం వరకు ఆ ప్రాంతంలో ఆంటీ నక్సల్స్ ఆపరేషన్ సెర్చ్ కొనసాగుతున్నట్లు ఎస్పి వెల్లడించారు.

## మోడల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి

మొదటి పేజీ తరువాయి..

డిగ్రీ కళాశాలలోని ఈకో గ్రీన్ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పరిశీలించారు. అనంతరం సెల్ఫీ పాయింట్‌లో ఫోటోలు దిగారు. కలెక్టర్ వెంట పలువురు అధికారులు ఉన్నారు. అంతకుముందు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల బూత్ నెం.177లో కలెక్టర్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.



# వేములవాడలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**నియోజక వర్గంలో 71.26శాతంగా పోలింగ్ నమోదు**

వేములవాడ, ప్రభాతవార్త.

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలకు సోమవారం జరిగిన పోలింగ్ వేములవాడలో ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పోలింగ్ సజావుగా సాగింది. దీంతో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఉదయం 7గంటల నుంచే ఓటర్లు బూత్‌లకు క్యూకట్టారు. ఎండ కారణంగా ఉదయం పూట ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ బూత్‌లలో తమ ఓటు హక్కు వినియోగించుకోగా మధ్యాహ్నం సమయంలో కొంత సన్నగిల్లింది. పోలింగ్ ముగిసేచివరి గంటల్లో ఒక్కసారిగా పోలింగ్ శాతం పెరిగింది. దీంతో పెద్ద ఎత్తున ఓటర్లు క్యూలైన్లలో బారులు తీరారు. పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు. ఫలితంగా సాయంత్రం 6గంటలకు ఓటింగ్ ముగిసే సరికి 71.26శాతం పోలింగ్ నమోదైనట్లు



ఎన్నికల అధికారులు ప్రకటించారు. సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు మాత్రం అధికారులు అనుమతి ఇచ్చారు. ఎన్నికల పోలింగ్ అనంతరం ఈవిఎంలను భద్రత మధ్య కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీకి తరలించి స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచారు. పోలింగ్ జరుగుతున్న సరళిని ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లాకలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ ఎప్పటికప్పుడు పరిశీలించారు.

# చందుర్తి మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**– 74.76శాతం ఓటింగ్ నమోదు**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో 33 పోలింగ్ బూతుల్లో కరీంనగర్ లోక్ సభ స్థానానికి జరిగిన పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 74.76శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్



ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం 7గంటలకు ప్రారంభమయిన పోలింగ్ ప్రశాంతంగా కొనసాగినప్పటికీ వివిధ గ్రామాల్లోని పలు పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ యంత్రాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వెంటనే అధికారులు అక్కడికి చేరుకొని ఆ సమస్యను పరిష్కరించగా, పోలింగ్ కొంత ఆలస్యంగా ప్రారంభమైంది. జోగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీల మధ్య కాస్త వివాదం జరుగగా, పోలీసులు చేరుకొని ఇరువర్గాలను సముదాయించారు. సమస్యాత్మక గ్రామాలైన నర్సింగాపూర్, తిమ్మాపూర్, జోగాపూర్, సనుగుల, లింగంపేట గ్రామాల్లో అదనపు పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రాత్రి పూట కూడా పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేశారు. రాత్రి 7గంటల తరువాత పోలింగ్ డబ్బాలను వేములవాడకు పోలీసు బందోబస్తు మధ్య తరలించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం జరిగిన పోలింగ్‌లో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజీ టు పీజీలోని పోలింగ్ కేంద్రంలో తన కుటుంభికులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని కాంగ్రెస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల, పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ హమీద్, పాపగారి రాజుగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. మండల కేంద్రంలో కేజీ టు పీజీలోని పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించి, పోలింగ్ జరుగుతున్న తీరును స్థానిక ఎస్సై రామ్మోహన్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ పూర్తయ్యేవరకు ఏలాంటి సంఘటనలు జరుగకుండా ఎప్పటకప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్పీ వెంట స్థానిక ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పిటిసి, ఎంపిపి

చందుర్తి, ప్రభాతవార్త.



లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో జడ్పిటిసి నాగం కుమార్ సోమవారం ఓటు హక్కును వినియోగించు కున్నారు. అలాగే నర్సింగాపూర్ గ్రామంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, చందుర్తిలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, లింగంపేట గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ జలగం కిషన్ రావు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కో-ఇంచార్జీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఓటింగ్ సరళిని జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఇంచార్జీ కొండూరు గాంధీ పరిశీలించారు. ముందుగా స్వగ్రామం గజసింగవరం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో జరిగిన పోలింగ్ సరళిని ఆయా గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## డిండి మండలంలో 71శాతం పోలింగ్

డిండి, మే 13,ప్రభాతవార్త

డిండి మండలవ్యాప్తంగా సోమవారం నిర్వహించిన పోలింగ్‌లో 71శాతం నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు వివరించారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగింది. ఈసందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు. అదేవిధంగా మండలకకేంద్రంలో67.41శాతం నమోదు అయింది. పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో, మండలకేంద్రంలో తమ ఓటుహక్కును వినయోగించుకున్నారు.

## మానవత్వం చాటుకున్న సిఐ

చందుర్తి, ప్రభాతవార్త.

సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విధుల్లో ఉన్న చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులకు బాసటగా నిలిచారు మర్రిగడ్డ, మూడపల్లి పోలింగ్‌కేంద్రంలో వీల్‌చైర్‌లో వచ్చిన వృద్ధులను సిఐ పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకు వెళ్లారు. మిగతా గ్రామాల్లో కూడా విధుల్లో ఉన్న పోలిస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులకు, వికలాంగులకు బాసటగా నిలిచారు.



కోరుట్ల వార్త

# కోరుట్లలో నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ముగిసిన పోలింగ్

కోరుట్ల, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసాయి. నియోజకవర్గ పరిధిలో 2,45,249 ఓటర్లుండగా అందులో పురుషులు 1,16,382, మహిళలు 1,28,863, ట్రాన్స్ జెండర్స్ 4గురు ఉన్నారు. ఎన్నికల నిర్వాహణలో నియోజకవర్గంలో 262పోలింగ్ స్టేషన్లుండగా అందులో కోరుట్ల పట్టణంలో 54, మండలంలో 35, మెట్‌పల్లి పట్టణంలో 47, మండలంలో 39, ఇబ్రహీంపట్నంలో 37, మల్లాపూర్‌లో 50పోలింగ్ కేంద్రాలు, అందులో 25సమస్యాత్మక కేంద్రాలుండగా, 20రూట్స్ లలో ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించారు. కోరుట్లలో కాంగ్రెస్ అభ ర్థి జువ్వాడి నర్సింగరావు, నాయకులు జువ్వాడి కృష్ణారావులు తమ కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా కేంద్రాలను బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి సందర్శించి, ఓటింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బంది వికలాంగులకు, నడవలేని వారికి వీల్‌చేర్ సహాయంతో కేంద్రానికి తీసుకెళ్లి ఓటు వేయించే అవకాశం కల్పించారు. పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతంలోని బూత్ నెంబర్ 160లో ఈవీయం సాయంత్రం 5గంటల ప్రాంతంలో మొరాయించడంతో ఈవీయం మార్చగా, రాత్రి 8.45గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సంప్రీత్‌సింగ్, ఎఎస్పీ భీంరెడ్డి, ఉప ఎన్నికల అధికారి రాజేశంలు తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.



**ఓటు హక్కును వినియోగించుకోవడం ఆనందంగా ఉంది : ప్రవళిక**

తాము మొదటి సారిగా ఓటు హక్కు వినియోగించుకోవడం ఆనందంగా ఉందని పట్టణానికి చెందిన మొదటి సారి ఓటు వేసిన ప్రవళిక అన్నారు. తాము పాఠశాలలో మాక్ పోలింగ్‌లో పాల్గొనగా, అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందని, నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేశామన్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్నా : హోటల్ గంగమ్మ**

మండలంలోని కల్లూర్ గ్రామంలోని హోటల్ గంగమ్మ 108సంవత్సరాల వృద్ధురాలు గ్రామంలోని పోలింగ్ బూత్ నెంబర్ 111లోకి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకుంది.

# సీబీఎస్ఈ ఫలితాలలో పారమిత ప్రభంజనం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



సోమవారం సీబీఎస్ఈ విడుదల చేసిన 10వ, 12వ తరగతి ఫలితాలలో పారమిత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, అధ్భుత విజయాలను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఫలితాల్లో మన్నా మెహ్వాష్ 97.47 అగ్రగామిగా నిలిచిందని, లక్ష్మిహసిని 95.6 శాతం, నందన్ ప్రణవ్ 95.2 శాతం, స్ఫూర్తి 95 శాతం, ఆశిష్ 94.6 శాతంలు తర్వాతి స్థానాల్లో నిలచారని, అదేవిదంగా 12వ తరగతిలో ఎంపీసీలో గట్టు మనస్విని 94శాతం అగ్రస్థానంలో నిలిచారని, నిర్మల కృష్ణ తేజ 91 శాతం, దేశిని సహర్త్ 90 శాతంతో తర్వాత స్థానాల్లో నిలచారని, బైపీసీలో బొమ్మిడి శివ 95 శాతంతో అగ్రగామిగా నిలవగా అయాన్ 91 శాతంతో, బీఈఏలో శ్రేష్ఠ 82 శాతంతో తర్వాత స్థానాలలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల అధినేత ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ.. 10, 12వ తరగతిలో విద్యార్థులు సాధించిన విజయాలు వారి కృషికి నిదర్శనమని, ఇందుకు ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని అభినందించారు. వారికి మద్దతునిచ్చిన ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, ఉపాధ్యాయులను, సమన్వయకర్తలను అభినందించారు. పాఠశాల విద్యార్జుల విజయానికి గర్వపడుతున్నామని, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి పాఠశాల మూలమని కొనియాడారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ ముకరంపురలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, ఆయన సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి, కుమారులు ప్రతీక్, ప్రణయ్, కోడలు హర్షిణిలతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా బోయినపలిన వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుంటే వారికి నచ్చిన నాయకున్ని ఎన్నుకోవచ్చాన్నారు.

# జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

**73.62 శాతం పోలింగ్ నమోదు**

**మద్యాహ్నం 1 గంట వరకే 47 శాతం పోలింగ్ నమోదు**

**జగిత్యాలలో ఓటు హక్కు వినియోగించుకున్న నిజాంబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లాలో సోమవారం ప్రశాంతంగా ఎన్నికలు జరుగగా సాయంత్రం ఏడు గంటల వరకు 73.62 శాతం పోలింగ్ నమెదైంది.నిజాంబాద్ లోక్‌సభ నియోజకవర్గం సంబంధించి జగిత్యాల జిల్లాలో జగిత్యాల,కోరుట్ల నియోజకవర్గం,అలాగే పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గాల సంబంధించి ధర్మపురి నియోజకవర్గం ఉంది.కాగా జగిత్యాల నియోజకవర్గంలో 2 లక్షల 36 వేల 675 ఓట్లు ఉన్నాయి.కోరుట్ల నియోజకవర్గంలో 3 లక్షల 45 వేల 249 ఓట్లు ఉన్నాయి.దర్మపురి నియోకవర్గంలో 2 లక్షల 30 వేల 786 ఓట్లు ఉన్నాయి.కాగా ఉదయం ఏడు గంటల నుండి 9గంటల వరకు కోరుట్ల నియోజకవర్గంలో 9 శాతం కాగా,జగిత్యాల నియోజకవర్గంలో 10.75 శాతం,ధర్మపురి నియోజకవర్గంలో 10.42 శాతం మొత్తం 8.70 శాతం నమోదైంది.అనంతరం 9 గంటల నుండి 11 గంటల వరకు కోరుట్ల నియోజకవర్గం 29.10,జగిత్యాల నియోజకవర్గం 30.10,ధర్మపురి 28.11 శాతం కాగా మొత్తం 29.10 శాతంగా నమోదైంది.అలాగే 11 గంటల నుండి మద్యాహ్నం 1 నుండి వరకు కోరుట్ల నియోజకవర్గం 47.77 శాతం,జగిత్యాల నియోజకవర్గం 47.15 శాతం నమోదు కాగా మొత్తం 46.96గా నమోదైంది.మద్యాహ్నం ఒకటి నుండి మూడు గంటల వరకు కోరుట్ల నియోజకవర్గంలో 60.44 శాతం,జగిత్యాల నియోజకవర్గంలో 58.93 శాతం,ధర్మపురి నియోజకవర్గంలో 60.23 శాతం మొత్తం 59.87 శాతం నమోదైంది.3 గంటల నుండి 5 గంటల వరకు కోరుట్ల నియోజకవర్గంలో 70.07 శాతం,జగిత్యాల నియోజకవర్గంలో 68.55 శాతం,దర్మపురి నియోజకవర్గంలో 69.83 శాతం,మొత్తం 69.49 శాతంగా నమోదైంది.కాగా 5 గంటల నుండి 7 గంటల వరకు కోరుట్ల నియోజకవర్గంలో 73.85 శాతం,కాగా జగిత్యాల నియోజకవర్గంలో 73.65 శాతం,ధర్మపురి నియోజకవర్గంలో 73.34 శాతం నమోదు కాగా మొత్తం 73.62 పోలింగ్ నమోదైంది.జగిత్యాల జిల్లాలో 785 పోలింగ్ స్టేషన్‌లో ఉండగా కోరుట్ల నియోజకవర్గంలో 262 జగిత్యాల నియోజకవర్గంలో 254,ధర్మపురి నియోజకవర్గంలో 269 మొత్తం పోలింగ్ స్టేషన్‌లు జిల్లాలో 785 ఉండగా ఈ పోలింగ్ స్టేషన్లో ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభం కాగా మండలంలోని నర్సింగాపూర్ జగిత్యాల పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో ఈవిఎంలు కొద్ది సమయం మోరాయించాయి.అనంతరం అదికారులు ఈవిఎంలను సరిచేసి కొద్ది సమయం తర్వాత పోలింగ్ సజావుగా నిర్వహించారు.ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఓటర్లు ఓటు వేయడానికి బారులు తీరారు.6 గంటలకు గేటు వేయగా ఏడు గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# సారంగాపూర్ మండలంలో పోలింగ్ ఓట్ల శాతం 76

సారంగాపూర్,ప్రభాతవార్త :



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలో నీ మొత్తం 23 బూత్‌లు ఉండగా, అందులో ఉన్న మొత్తం ఓట్లు 20172 ఉండగా 15413 ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఓట్ల శాతం 76 శాతం పోలయ్యిందని మండల తహశీల్దార్ రమేష్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు సిఐ ఆరీఫ్ అలీఖాన్,ఎస్సై దత్తాద్రి చేపట్టారు.ఉమ్మడి రేచపల్లి గ్రామంలో 4 బూత్‌లు ఉండగా లచ్చనాయక్ తండా,భీంరెడ్డి గూడెం,మ్యాదారంతండా గ్రామ పంచాయతీలో ఉన్న ఓటర్లు గ్రామంలోకి వచ్చి ఓటు వేయడానికి సుమారు రెండు కిలో మీటర్ల దూరం నుంచి వచ్చి చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.వారి గ్రామ పంచాయతీలోనే ఓటు వేసేలా బూత్‌లు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తిపై కత్తితో దాడి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతంలో కుటుంబ కలహాలతో ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేశారు. ఈ దాడిలో అల్లమయ్యగుట్ట ప్రాంతానికి అబ్దుల్లా అనే వ్యక్తి కాల్వగడ్డ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కత్తితో దాడి చేయగా గాయలైన అబ్దుల్లాను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సనందించారు. ఈ దాడిపై అబ్దుల్లా తండ్రి షాదుల్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దాడికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు.

# ఓటు హక్కు ఉపయోగించుకొని ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చు

**-ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం కరీంనగర్ క్రిస్టియన్ కాలనీలోని శ్రీయ వోకేషనల్ జూనియర్ కళాశాలలో కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ద్వారానే పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చన్నారు. కరీంనగర్ ప్రజలు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.. దేశం సన్మార్గంలో నడవాలన్న.. దేశంతో పాటు రాష్ట్రం అభివృద్ధి కావాలంటే అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు.. ఎమ్మెల్యే వెంట నాయకులు మేచినేని అశోక్ రావు, బత్తుల శ్రీధర్, లంక రవీందర్, గంటల రేణుక, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటేసిన కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం కరీంనగర్ నగరంలోని శ్రేయ ఒకేషినల్ జూనియర్ కాలేజీలో ఆయన ఓటేసారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా అదే బూత్‌లో ఓటేసారు. ఓటు వేయడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని.. నిజాయతీగా ప్రజాసేవ చేసే వారికి ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు, కరీంనగర్ అభివృద్ధికి పునాదులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బీర్‌పూర్ మండలం చిన్న కొల్వాయి గ్రామంలో రికార్డు స్థాయిలో 100 శాతం పోలింగ్

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని నూతన గ్రామ పంచాయతీ చిన్న కొల్వాయి గ్రామంలో రికార్డు స్థాయిలో 100 శాతం పోలింగ్ పూర్తి వివరాల్లోకి వెళితే చిన్న కొల్వాయి గ్రామ పంచాయతీలో మొత్తం జనాభా 165 మంది కాగా అందులో నుండి 110 మంది ఓటర్లు 45 మంది పురుషులు 65 మంది స్త్రీలు ఓటు హక్కును కలిగి ఉన్నారు.అందులో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మధ్యప్రదేశ్ నుంచి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న దంపతులు.గ్రామంలో కాకుండా ఎక్కడో సుదూర దూరంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సింగెరోలో జిల్లాలో మైనింగ్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కొట్నాక శ్రీను,హరిప్రియ దంపతులు,హైదరాబాద్‌లో పనిచేసే చిక్రం బుచి రాములు అక్కడి నుండి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొనొ ఓటు ప్రాధాన్యత తెలియజేశారు.వారితో పాటు నూతన యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.100 శాతం ఓటింగ్ నమోదు కావడంపై ఎన్నికల అధికారులు,స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.100 శాతం పోలింగ్ జరగటానికి గ్రామస్తులకు ప్రోత్సహించిన అధికారులను అభినందించారు.

## ఉన్న ఊరిలో ఓటు హక్కు గల్లంతు

### వేరే ఊరిలో ఓటు హక్కు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి రవి తుంగూర్ నివాసి.ఇతనికి చెందిన ఓటు హక్కును తుంగూర్ గ్రామం నుండి తొలగించి దరూర్ గ్రామంలో రావడంపై ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులు ఎలాగైన విచారించి తన ఓటు హక్కు తన గ్రామంలో వచ్చేలాగా చేయాలని వేడుకున్నాడు.ఇప్పుడు తన ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం లేకపోయినా భవిష్యత్తులో అయిన తన ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు కల్పించాలని అధికారులను వేడుకున్నాడు.

## వైభవంగా నృసింహ నవరాత్రోత్సవాలు ప్రారంభం

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి నవరాత్రోత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉదయం వేళలో దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో గోదావరి నదికి వెళ్లి,గోదావరి మాతకు పూజలు నిర్వహించడం అందరం బిందె తీర్థాన్ని ఆలయానికి తీసుకువచ్చారు.అనంతరం స్వామివారికి స్వస్తి పుణ్యాహవాచనం,కలశ స్థాపన పూజ,పంచోపనిషత్ లతో అభిషేకం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే సాయంత్రం వేళలో సహస్ర కలశ స్థాపన,నవగ్రహ,యోగ వాస్తు,నిత్య హోమం,నిత్య కళ్యాణం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల సందడి కనిపించింది.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేస్థానం ఈవో శ్రీనివాస్,స్థానిక ప్రజాప్రతినిధులు, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికా నుండి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న యువకుడు

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*




జగిత్యా ల పట్టణం లోని శివవీధిలోని 190వ పోలింగ్ బూత్‌లో అమెరికా నుండి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న యువకుడు.

## జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



నిర్వహిస్తున్న లోక్‌సభ ఎన్నికలు సోమవారం పోలింగ్ జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు.ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ప్రజలు స్వేచ్ఛగా,స్వతంత్ర్యంగా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పెట్రోలింగ్ వాహనాలు,ప్రత్యేక పోలీస్ బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు.

## ఓటింగ్‌లో సీనియర్ సిటిజెన్స్ ముందంజ

### జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



ఓటింగ్ శాతం పెంచే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచనలు ,కల్పించిన సౌకర్యాల మేరకు జిల్లాలో సీనియర్ సిటిజెన్స్ అత్యధిక శాతం తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలంగాణ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.60 ఏళ్ల నిండి 85 ఏళ్లలోపు సీనియర్ సిటిజెన్స్ దాదాపు 90 శాతం తమ ఓటు హక్కు వినియోగించుకోవడం అందరికీ ఆదర్శనీయమన్నారు.85 ఏళ్లు నిండిన వృద్దులకు ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటి నుంచే ఓటు సౌకర్యం కల్పించిన ఎన్నికల కమిషన్‌కు,జిల్లాలో పకడ్బంధీగా అమలు చేసిన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు కృతజ్ఞతలు తెలిపారు.

## తునికకు సేకరణ కోసం వెళ్లి చెట్టుపై నుండి పడి గాయాలు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన దూట శ్రీనివాస్ తూనికకు సేకరణ కోసమని వెళ్లి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలయి కరీంనగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ప్రభుత్వ విప్

### అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి

*ఎండపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ఎక్కడ అసంఘటనలు జరగకుండా పోలింగ్ జరిగింది.నేపథ్యంలో ధర్మపురి నియోజకవర్గం లోని పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం రోజున ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ఎమ్మెల్యే వివేక్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరి నోట విన్న హస్తమే అంటున్నారని,ప్రస్తుతం ధర్మపురిలో హస్తం హావా నడుస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ ఎంపిగా వంశీ రెండు లక్షల భారీ మెజార్టీతో గెలుపొందుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు.



## జగిత్యాల వార్త

## పెన్షన్ దానం కాదు హక్కు

### తెలంగాణ హైకోర్టు స్పష్టం

### టిపెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



పెన్షనర్స్ అనేది రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే దానమో,వరమో కాదని,రాజ్యాంగ బద్ధమైన హక్కు అని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి అశోక్‌కుమార్ తెలిపారు.ఆయన అసోసియేషన్ కార్యాలయంలో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర తెలుగు అకాడమీలో వివిధ పోస్టుల్లో ఉద్యోగాలు చేసి 2014 జూన్ 2 తర్వాత ఉద్యోగ విరమణ చెందిన బి.వరలక్ష్మితో సహ మరో 14 మంది ఉద్యోగులు తెలంగాణ అకాడమీ విభజన వివాదాలు పెండింగ్‌లో ఉండడం,నిధులు,ఉద్యోగాల పంపకాలు తేలకపోవడంతో తమ పెన్షన్లు సక్రమంగా చెల్లించడం లేదని తెలంగాణ హైకోర్టులో కేసు దాఖలు చేశారు.వాదనలు విన్న హైకోర్టు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలు రెండు నెలల్లో పిటిషనర్ల సహ ఉద్యోగుల విభజనను పూర్తి చేయాలని ఆదేశించింది.ఆస్తులు,అప్పులను 58 శాతం 42 శాతం నిష్పత్తిలో రెండు రాష్ట్రాలు పంచుకోవాలని హైకోర్టు పేర్కొంది.ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.హైకోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పడంతో ఎపి,తెలంగాణ ఉద్యోగుల విభజన,నిదులు,పెన్షన్ నిదుల విభజనపై ఒప్పందానికి వచ్చాయి.అయినప్పటికీ తమకు పూర్తి స్థాయి పెన్షన్ చెల్లించడం లేదని పేర్కొంటూ పిటిషనర్లు మళ్లీ 2023 డిసెంబర్‌లో హైకోర్టును ఆశ్రయించారు.వాదనలు విన్న జస్టిస్ సుజయ్ పాల్,జస్టిస్ తుకారాంజీల దర్మాసనం రిటైర్డ్ ఉద్యోగులకు పూర్తి పెన్సన్ ఇవ్వాలని,జాప్యం చేసినందుకు 6 శాతం వడ్డీ కూడా ఇవ్వాలని పేర్కొంది.ఇరు రాష్ట్రాల తెలుగు అకాడమీలు ఈ ఆదేశాలను అమలు చేసి జూన్ 24 లోపు హైకోర్టు రిజిస్ట్రార్ జ్యూడిషియల్‌కు నివేదికను సమర్పించాలని హైకోర్టు సూచించిందని హరి అశోక్‌కుమార్ పెన్షనర్లుకు తెలిపారు.

## ధర్మపురి నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతం

*ధర్మపురి,ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ నిర్వహించగా ధర్మపురి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.నియోజకవర్గంలోని 269 పోలింగ్ కేంద్రాల్లో ఉదయ 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా నియోజకవర్గంలో 73.34 శాతం పోలింగ్ నమోదైంది.ఉదయం వేళలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించేందుకు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలిరావడంతో చాలా కేంద్రాలలో బారులు తీరారు.మద్యాహ్నం వేళలో ఎండి వేడిమిలో కొంత మందకోడిగా సాగిన సాయంత్రం వేళలో అదిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కొందరు యువతి,యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా,కురువృద్దుల సైతం ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ప్రశాంతంగా పోలింగ్

### 75 శాతం పోలింగ్ నమోదు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గొల్లపల్లి మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.ఈ సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.గొల్లపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 38 వేలకు గాను 29 వేల ఓట్లు పోలయ్యాయి.75 శాతం పోలింగ్ నమోదైంది.మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులు గడ్డం వంశీకృష్ణ,కొప్పుల ఈశ్వర్‌లు సందర్శించారు.పోలింగ్ సరళి గురించి వారు కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.అత్యదిక మోజార్టీతో గెలుస్తామని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రజలు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని జాగృతి మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కుటుంబ సభ్యులతో కలిసి ఓటర్‌లతో సమానంగా క్యూలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అతి కీలకమైనదని, ప్రజాప్రతినిధులను ఎన్నకునేందుకు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లను బీఆర్ఎస్ పార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటు నమోదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం వేళ ఓటర్‌లు బారులు తీరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో వృద్దురాలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి రాగా.. నడవలేని పరిస్థితిలో ఉన్న వృద్దురాలుని వీల్ చైర్‌లో కూర్చోబెట్టుకొని పోలింగ్ కేంద్రంలోకి మున్సిపల్ కమీషనర్ తీసుకెళ్లారు.

**మెట్‌పల్లి మండలంలో...** మెట్‌పల్లి మండలంలోని 23 గ్రామాల్లో 47 పోలింగ్ కేంద్రాలు, 4 ఆదర్శ పోలింగ్ కేంద్రాలు, 1 వికలాంగుల కేంద్రాలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఆదివారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంతో తమ ఓటు వినియోగి ంచుకునేందుకు క్యూలు కట్టారు. మండలంలోని బండలింగాపూర్ 31వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మోరాయించడంతో టెక్నికల్ అధికారులు సరిచేయడంతో 10 నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమయ్యింది. ఓటర్ లిస్టులో పేరు గల్లంతో కావడంతో కొంత మంది నిరాశతో ఓటు వేయకుండానే వెనుదిరిగారు. అమెరికాలో చదువుకుంటున్న వేంపేట గ్రామానికి చెందిన ఏలేటి సమత, ఏలేటి రిషికలు అను ఇద్దరు అక్కచెల్లెల్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి గ్రామానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వెల్లుల్ల గ్రామానికి చెందిన ఒరుగంటి రాజనర్సయ్య, లస్మవ్వ 90 ఏళ్ళ వృద్ద దంపతులు నడవడం రాకున్న తమ ఓటు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రంకు వెళ్ళగా పేరు లేకపోవడం నిరాశకు గురయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నామని నడవ రాకున్న వీల్ చైర్‌లో వచ్చామని పేరు లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు.



**ఇబ్రహీంపట్నం మండలంలో.. పోలింగ్ కేంద్రంలో యువకుడి సెల్ఫీ**

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ఓ యువకుడు పోలింగ్ కేంద్రంలో సెల్ఫీ దిగిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వేములకుర్తి గ్రామంలో 8వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు వెళ్ళిన ఓ యువకుడు సెల్ఫీ దిగాడు. వెబ్ కెమెరాలలో గమనించిన పోలింగ్ సిబ్బంది ప్రెసిడింగ్ ఆఫీసార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు యువకుడి మొబైల్ స్వాధీనం చేసుకున్న పోలింగ్ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.





# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ఒకరి 'ఓటు'.. మరొకరు వేశారు

**- పోలింగ్ బూత్‌కు వెళ్లిన మహిళకు చుక్కెదురు**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ఓటు హక్కు వినియోగించుకోవాలని పోలింగ్ బూత్‌కు వెళ్లిన ఓ మహిళకు తన ఓటు మరొకరు వేయడంతో.. చుక్కెదురైన సంఘటన మెట్‌పల్లి పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. మెట్‌పల్లి పట్టణంలోని 16వ వార్డుకు చెందిన జిన్న లక్ష్మి అనే మహిళ స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలలో బూత్ నెంబర్ 197లో ఓటు వేసేందుకు వెళ్లగా 'మీ ఓటును ఇది వరకే ఎవరో వేశారు' అని అధికారులు చెప్పడంతో సదరు మహిళ తీవ్ర నిరాశకు గురయ్యింది. తన ఓటు వేరేవారు ఎలా వేస్తారని ఎన్నికల అధికారులను నిలదీసింది. ఈ విషయమై స్పందించిన సెక్టార్ అధికారి నరేష్ సదురు మహిళలకు ఓటు వేసే అవకాశం కల్పిస్తామని, సాయంత్రం వరకు సమయం కావాలని కోరారు. అలాగే మహిళ ఓటు హక్కును దుర్వినియోగం చేసినవారిని గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**పాలకుర్తి, ప్రభాత వార్త** పెద్దపల్లి పార్లమెంట్ కు సంబంధించిన పోలింగ్ మండలంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 32 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో కూలింగ్ సజావుగా సాగింది. ఎక్కడ కూడా తమ ఓటు హక్కు గల్లంతయిందని గాని ఓటర్ లిస్టులో తమ పేరు లేదని లేక తమ ఓటు ను ఎవరో వేశారనేటువంటి ఆరోపణలు ఎక్కడ కూడా వినబడలేదు. పోలింగ్ స్లిప్పులు ముందుగానే పంచడం వల్ల ఓటర్లు నేరుగా తమ పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్ళి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులకు ట్రై సైకిల్స్ ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా సహకరించారు. ముస్లిం మహిళలు తమ సాంప్రదాయం ప్రకారం బుర్ఖాలో రావడంతో పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మహిళా అధికారులు వారిని క్షుణ్ణంగా పరిశీలించి ఓటు వేసేందుకు అనుమతించారు. పోలింగ్ కేంద్రాల వల్ల బారులు తీరిన ఓటర్లు ఎండ నుండి ఉపశమనం పొందారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద చల్లటి మంచినీరు అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థులకు ఓట్లు వేయాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది. పోటీలో ఉన్న అభ్యర్థులు తమ కార్యకర్తల కొరకు టీఫిన్లు, భోజనాలు ఏర్పాటు చేశారు. పోలీసులు అన్ని కేంద్రాలను సందర్శిస్తూ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు పర్యవేక్షించారు. కాంగ్రెస్ భారతీయ జనతా పార్టీ భారాస పార్టీల నాయకులు తమ తమ అభ్యర్థులు గెలుస్తున్నారనేటువంటి ధీమాను వ్యక్తం చేయడం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కనిపించింది. కాంగ్రెస్ నుండి ముక్కెర శ్రీనివాస్, బయ్యపు మనోహర్ రెడ్డి, సూర సమ్మయ్య, పాత రవీందర్, గంగాధర రమేష్, పర్షినేని శ్రీనివాస్, భారాస నుండి ఇంజపూరి నవీన్, సర్వర్ పాషా, ఎర్రం స్వామి, ముల్కల కొమురయ్య, కోండ్ర చందర్, కోల లత, తీగల కొమురయ్య, భారతీయ జనతా పార్టీ నుండి మండల స్థాయి నాయకులు ఎవరు కనపడినప్పటికి కార్యకర్తలు మాత్రం ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తమ ఉనికిని చూపటం గమన్హారం, ఏదేమైనా పార్లమెంట్ ఎన్నికలు మాత్రం సజావుగా సాగాయి.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్, పెద్దపల్లి ఏసిపి

**- మొరాయించిన ఈవీఎం లు - అప్రమత్తమైన అధికారులు**

**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి పార్లమెంట్ పరిధీలో ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో పోలింగ్ బూత్ నెంబర్ 171, జీలకుంట గ్రామంలో పోలింగ్ బూత్ నెంబర్ 176 గల పోలింగ్ బూతులలో ఈవీఎం లు సుమారు 30 నిమిషాల పాటు మొరాయించడంతో అప్రమత్తమైన అధికారులు ఈవీఎం లను సరి చేసి ఓటు హక్కును వినియోగించేలా చేశారు. మండలంలోని కొలనూర్ గ్రామంలో పెద్దపల్లి అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్, కొలనూర్ మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 146, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 143, 144, 145 లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కు వినియోగించుకునే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్ పరిశీలించారు. అదే విధంగా మండలంలోని గుండ్లపల్లి, కనగర్తి, మడక, పోత్కపల్లి తో పాటు ఇతర గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను అదే విధంగా పోలింగ్ జరిగే పోలింగ్ సరళిని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జి. అశోక్ రెడ్డి నిర్వహిస్తున్న బందోబస్తును పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ పరిశీలించారు. అదే విధంగా మండలంలోని గ్రామాలలో పోలింగ్ బూతులలో పోలైన ఓట్ల సరళిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి వారి వారి పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. వారి వారి అభ్యర్థి గెలుపును ధీమా వ్యక్తం చేశారు. ఓదెల మండలంలో మొత్తం ఓటర్లు 35 వేల 274 కాగా 25279 ఓట్లు పోలయ్యాయి. పోలైనా ఓట్లు 12811 పురుషులు ఓటు హక్కు వినియోగించుకోగా 12468 మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో 71.66 శాతం పోలైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోత్కపల్లి ఎస్ఐ జి. అశోక్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు.



## ఈసాల తక్కలపల్లిలో ఆత్మహత్య

**పాలకుర్తి, ప్రభాత వార్త:** మండలంలోని ఈసాల తక్కల్లపల్లిలో బానోతు తిరుపతి (35) అనే వ్యక్తి ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. బసంత్ నగర్ ఎస్ఐ ఆర్ స్వామి తెలిపిన వివరాల ప్రకారం బానోతు తిరుపతి అతని భార్య సరిత మధ్యలో గత కొన్ని రోజుల నుండి కుటుంబ తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోని గత 15 రోజుల క్రితం అతని భార్య భర్తతో కూడా పడి పిల్లలతో కలిసి తన పుట్టింటికి రామగుండంకు వెళ్ళిపోయింది. మద్యానికి బానిసగా మారిన తిరుపతి సోమవారం తెల్లవారుజామున ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ వివరించారు. కేసు నమోదు చేసుకోని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.



## బీజేపీ కార్యకర్తకు గాయాలు

**కథలాపూర్, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ కార్యకర్త నేతుల మల్లేశం అనే వ్యక్తిపై దాడి చేసి గాయపరిచనట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇరు పార్టీల వారు వాహనాలపై ఓటర్‌లను చేరవేసే క్రమంలో టీఆర్ఎస్ కార్యకర్తలు తమ వాహనంలో ఓటర్లను తీసుకొని పోలింగ్ స్టేషన్ వద్దకు వెళ్లే క్రమంలో బీజేపీ కార్యకర్తలు వాళ్ళ శిబిరం వద్ద ఆపడానికి ప్రయత్నించగా ఆటోతో పాటు బీజేపీ కార్యకర్తను ఢీ కొట్టడంతో మల్లేశంకు నడుముకు, కాలు వద్ద గాయాలైనట్లు బాధితుడి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టీఆర్ఎస్ కార్యకర్తలు జడ్పీటీసీ నాగం భూమయ్య, గంగ మల్లయ్య, డ్రైవర్ మల్లేష్‌తో పాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. గాయపడ్డ మల్లేశంను కోరుట్ల ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.



## గాయపడ్డ బాధితున్ని ఆసుపత్రిలో చేర్పించన బండి సంజయ్

**కథలాపూర్, ప్రభాతవార్త:** కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్తల చేతులో గాయపడ్డ నేతుల మల్లేశం విషయమై కరీంనగర్ పార్లమెంటరీ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ స్పందించారు. గాయపడ్డ మల్లేశంను కరీంనగర్ఆసుపత్రికి తరలించాలని బండి సంజయ్ చెప్పడంతో మల్లేశంను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. బండి సంజయ్ సోదరుడు సంపత్ బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.



రాజన్న సిరిసిల్ల వార్త
సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

# ఇల్లంతకుంట మండలంలో 77 శాతం పోలింగ్

- మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు

**ఇల్లంతకుంట, మే 13, ప్రభాతవార్త:** ఇల్లంతకుంట మండలంలో పోలింగ్ 77 శాతంగా నమోదయింది. ఇల్లంతకుంట మండలంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఉదయం మందకోడిగా సాగిన 10 గంటల నుండి పోలింగ్ పెరుగుతూపోయింది. కొత్త ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇల్లంతకుంట ఎంపీపీ శ్రీ వెంకటరమణారెడ్డి జడ్పీటీసి సిద్దం వేణు కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజెపి పార్టీల అధ్యక్షులు రాఘవరెడ్డి పల్లె నర్సింహారెడ్డి కొత్త శ్రీనివాస్ రెడ్డిలు తమ ఓటు హక్కును వారి వారి గ్రామాల్లో వినియోగించుకున్నారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలలో



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రాజు గౌడ్ క్రమక్రమంగా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ వెంకటరమణారెడ్డి గుడిసె ఐలయ్య యాదవ్ పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి వసుల వెంకటి తదితర నాయకులు మండలంలోని పొత్తూరు వల్లంపట్ల కందికట్కూర్ పెద్ద లింగాపూర్ దాచారం అనంతరం రహీంకాన్ పేట ఓబులాపురం తదితర గ్రామాలలో పర్యటిస్తూ కార్యకర్తలను కలుసుకుంటూ ఓటింగ్ సరళి పరిశీలించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు జడ్పీటీసీ సిద్ధం వేణు పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఎంపీటీసి ఒగ్గు నరసయ్య యాదవులు మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ తమ పార్టీ కార్యకర్తలను కలుసుకుంటూ ఓటింగ్ ప్రక్రియను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. మండల బీజెపి పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ తమ పార్టీ కార్యకర్తలను కలుసుకుంటూ ఓటింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

## మల్యాల మండలంలో పోలింగ్ ప్రశాంతం



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మల్యాల, రామన్నపేటలో ఈవీఎం లు కొద్దిసేపు మొరాయించగా అరగంట లోపు మరమ్మత్తు చేయించారు. మహిళ కోసం ప్రత్యేకించి మల్యాలలో ఆదర్శ మహిళ ఓటర్ పోలింగ్ కేంద్రంని ఏర్పాటు చేసి ఓటర్లకు ఆకట్టుకునే విధంగా అందంగా అలంకరించి ముగ్గులు వేసి వాయినాలను అందించారు. ఈ కార్యక్రమంలో మల్యాల గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్ తో పాటు మహిళలు పాల్గొన్నారు. కాగా మొదటిసారి ఓటు హక్కు పొందిన యువతీ, యువకులు పోలింగ్ కేంద్రాలకు ఉత్సాహంగా వచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఓటింగ్ సరళిని పరిశీలించారు. దివ్యాంగులకు ప్రత్యేకించి ఏర్పాటు చేసిన ఆటోలలో పలువురు వికలాంగులు, వృద్ధులను పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న 95 ఏళ్ల బామ్మ

**ఇల్లంతకుంట, మే 13, ప్రభాతవార్త:**



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని 95 ఏళ్ల బామ్మ తన ఓటు హక్కు వినియోగించుకుంది. సోమవారం రోజున జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో ఆమె తన ఓటు హక్కు వినియోగించుకుంది. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భీమనాతిని లక్ష్మి 95 సంవత్సరాలు ఉంటుంది. ఆమె భర్త భీమనాతిని నరసయ్య గాంధేయవాది. లక్ష్మి తన కోడుకుతో పాటు తన ఓటు హక్కు ఉదయాన్నే ఇల్లంతకుంట పోలింగ్ స్టేషన్ 286లో తన ఓటు వేసింది. ఆమె సీరియల్ నెంబర్ ఓటర్ లిస్టులో 260లో తన ఓటు వేసింది. ఆమె సీరియల్ నెంబర్ ఓటర్ లిస్టులో 260గా నమోదయింది. చదువుకున్న యువకులే ఓటు హక్కు వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఈ రోజులలో 95 ఏళ్ల బామ్మ ఓటు వినియోగించుకోవడం గర్వించదగ్గ విషయం.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన అంకని భీమయ్య (56) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం భీమయ్య తన టివిఎస్ ఎక్స్ ఎల్ ఎపి 15 బిసి 6030 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా అదుపు తప్పి కింద పడిపోయి చనిపోయాడని తెలిపారు. మృతుని కొడుకు అంకని సాయి కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



**రుద్రంగి, మే 13, ప్రభాతవార్త:** రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎటువంటి అంఛనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రత బలగాల మధ్య ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రుద్రంగి మండలం కేంద్రంతో పాటు మానాల, గిరిజనతండా గ్రామాల్లో మొత్తం 13,237 మంది ఓటర్లు ఉన్నారని, 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రుద్రంగిలో 7 బూత్లలో 8466 మంది ఓటర్లు ఉండగా 5884 మంది ఓటు హక్కు



వినియోగించుకున్నారు. మానాల, గిరిజన తండాల్లో 4 బూత్లలో 4869 మంది ఓటర్లు ఉండగా 9541 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రుద్రంగిలో 69.50 శాతం, మానాలలో 72.7 పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. తన స్వంత గ్రామమైనా రుద్రంగిలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## నిత్య అన్నదాన సత్రానికి లక్ష విరాళం అందించిన భక్తుడు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గల నిత్య అన్నదాన సత్రంకు హైదరాబాద్ కు చెందిన ఓ భక్తుడు కృష్ణ అంజలి అంజన్ పేరిట ఒక లక్ష రూపాయల విరాళాన్ని సోమవారం అందజేశారు. ఈ మేరకు ఆలయ అధికారులు విరాళ చెక్కును అందజేయగా ఆలయం తరపున వారికి శ్రీ స్వామివారికి ప్రత్యేక దర్శనం కల్పించి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎంపీటీసీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ



**ఇల్లంతకుంట, మే 13, ప్రభాతవార్త:** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కందికట్కూర్ గ్రామ ఎంపీటీసీ దొమ్మాటి కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో ఇల్లంతకుంట మండల పరిషత్ అధ్యక్షుడు వి. వెంకటరమణారెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం రోజున ఎంపీటీసీ నివాసంలో జన్మదిన వేడుకలు జరిగాయి. మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్ కూడా ఎంపీటీసీ కిషోర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కందికట్కూర్ తాజా మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ కనకయ్య రమేష్ అశోక్ రోషాలు గ్రామంలోని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు ఎంపీటీసీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కిషోర్ గౌడ్ తన జన్మదిన వేడుకలలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదములు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ విప్

**రుద్రంగి, మే 13, ప్రభాతవార్త:** రుద్రంగి మండల కేంద్రంలో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమావారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన కుమారుడు కార్తీక్ కూడ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరితోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు



**రామగిరి-ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన పోలింగ్ కేంద్రాల్లో యువత పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. నాగేపల్లి గ్రామానికి చెందిన యువకులు తమ ఓటు హక్కును ప్రజాస్వామ్యంలో వినియోగించుకోవడం గర్వంగా ఉందన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత ముందుకొచ్చి ఓటువేయాలని, ఓటు హక్కే కాదు మనందరి బాధ్యత అన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకి వచ్చి ఓటు వేయాలని కోరారు. అలాగే ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు.



కరీంనగర్,ప్రభాతవార్త: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.. బండి సంజయ్ మొదటగా సోమవారం కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుండి జ్యోతినగర్‌లోని తన నివాసానికి వెళ్లి హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతీ స్వామిని దర్శించకుని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం జ్యోతినగర్ సాధన స్కూల్‌లో(174వ పోలింగ్ బూత్) కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం అన్నారు... అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



మంథని నియోజకవర్గం ధన్వాడలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఐటి మంత్రి శ్రీధర్‌బాబు



హుస్నాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్



రుద్రంగి ప్రభాతవార్త: రుద్రంగి మండల కేంద్రంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన కుమారుడుతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కు వినియోగించుకుంటున్న కలెక్టర్ యాస్మిన్‌భాష



ఓటు హక్కు వినియోగించుకుంటున్న కలెక్టర్ అనురాగ్ జయంతి





కరీంనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న కలెక్టర్ దంపతులు



హుజూరాబాద్ నియోజకవర్గం సింగపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఓడితెల ప్రణవ్



బోయినిపల్లి మండలం కోదురుపాకలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న సుంకే రవిశంకర్



ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



వీణవంకలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



కరీంనగర్ ముకరంపురలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలం నాగారంలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ గవర్నర్



కరీంనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి గంగుల కమలాకర్



జగిత్యాల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 154వ పోలింగ్ బూత్‌లో తన ఓటు వేరే వారు వేశారని సిపి అభిషేక్ మొహతాకు మొరపెట్టుకుంటున్న షేక్ మైముద



అంతర్గంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నగరంలోని క్రిస్టియన్ కాలనీలోగల (నెహ్రూ విగ్రహం వద్ద) శ్రేయో ఒకేషనల్ జూనియర్ కలేజ్‌లో కుటుంబ సభ్యలతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నరు.



కోరుట్లలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిసున్న ఎస్పీ



మానకొండూర్ మండలం పచ్చునూర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న కవ్వంపల్లి సత్యనారాయణ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషినల్ కలెక్టర్



చొప్పదండి లోని పోలింగ్ సరళని పరిశీలిస్తున్న కరీంనగర్ సిపి అభిషేక్ మెహత



ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు



మంచిర్యాల జిల్లా తిమ్మాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్



జమ్మికుంటలో ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధురాలు



మల్కాపేటలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న చలిమెడ



జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామంలో వృద్ధున్ని వీల్ చైర్‌లో పోలింగ్ స్టేషన్‌కు తీసుకువెళ్తున్న కార్యకర్త..



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న హోటల్ గంగమ్మ



హుజూరాబాద్ నియోజకవర్గం గూడూరు గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు



సారంగపూర్ మండలంలో నీరేచపల్లి గ్రామంలో..



కరీంనగర్,ప్రభాతవార్త: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.. బండి సంజయ్ మొదటగా సోమవారం కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుండి జ్యోతినగర్‌లోని తన నివాసానికి వెళ్లి హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతీ స్వామిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం జ్యోతినగర్ సాధన స్కూల్‌లో(174వ పోలింగ్ బూత్) కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం అన్నారు... అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



మంథని నియోజకవర్గం ధన్వాడలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఐటి మంత్రి శ్రీధర్‌బాబు



హుస్నాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్



రుద్రంగి ప్రభాతవార్త: రుద్రంగి మండల కేంద్రంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన కుమారుడుతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కు వినియోగించుకుంటున్న కలెక్టర్ యాస్మిన్‌భాష



ఓటు హక్కు వినియోగించుకుంటున్న కలెక్టర్ అనురాగ్ జయంతి





కరీంనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న కలెక్టర్ దంపతులు



హుజూరాబాద్ నియోజకవర్గం సింగపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఒడితెల ప్రణవ్



బోయినిపల్లి మండలం కోదురుపాకలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న సుంకె రవిశంకర్



ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



వీణవంకలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



కరీంనగర్ ముకరంపురలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలం నాగారంలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ గవర్నర్




కరీంనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి గంగుల కమలాకర్



జగిత్యాల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 154వ పోలింగ్ బూత్‌లో తన ఓటు వేరే వారు వేశారని సిపి అభిషేక్ మెహతాకు మొరపెట్టుకుంటున్న షేక్ మైమున



అంతర్గంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నగరంలోని క్రిస్టియన్ కాలనీలోగల శ్రేయో ఒకేషనల్ జూనియర్ కలేజీలో (నెహ్రూ విగ్రహం వద్ద) కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నరు.



కోరుట్లలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిసున్న ఎస్పీ



మానకొండూర్ మండలం పచ్చునూర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న కవ్వంపల్లి సత్యనారాయణ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషినల్ కలెక్టర్



చొప్పదండి లోని పోలింగ్ సరళని పరిశీలిస్తున్న కరీంనగర్ సిపి అభిషేక్ మెహత



ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్మన్ పుట్టా మధు



మంచిర్యాల జిల్లా తిమ్మాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్



జమ్మికుంటలో ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధురాలు



మల్యాపేటలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న చలిమెడ



జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో వృద్ధున్ని వీల్ చైర్‌లో పోలింగ్ స్టేషన్‌కు తీసుకువెళ్తున్న కార్యకర్త..



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న హోటల్ గంగమ్మ



హుజూరాబాద్ నియోజకవర్గం గూడూరు గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు



సారంగపూర్ మండలంలో నీరేచపల్లి గ్రామంలో..

# హుజురాబాద్‌లో ప్రశాంతంగా 73.66 పోలింగ్ నమోదు

## ఎమ్మెల్యే కౌశిక్, ఓడితల ప్రణవ్ ఓటు హక్కు వినియోగించుకున్న నేతలు



***జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:***

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలలో ఎన్నడు లేని విధంగా ప్రశాంతమైన వాతవారణంలో, 305 పోలింగ్ కేంద్రాలలో ఏ ఒక్క ఈవిఎం మొరా ఇంచకుండా, మొదటి సారిగా సకాలంలో ఎన్నికలు సాఫీగా ముగిసాయి. ఎన్నికలకు ముందు కరీంనగర్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి, హుజురాబాద్ ఎన్నికల అధికారి రమేష్‌బాబులు శాస్త్రీయంగా పక్కా ప్రణాళికలతో, ఎన్నికల నియామవళిని అమలు జరిగేవిధంగా చర్యలు తీసుకున్నారు. అయినప్పటికి హుజురాబాద్ ప్రాంతంలో కొన్ని సమస్యాత్మక గ్రామాలు ఉండడంతో, సోమవారం సిపి అభిషేక్ మహంతి, ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, నిఘా విభాగం అధికారి సృజన్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీస్ బృందం నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో పర్యటించారు. వేసవి కాలం కావడంతో, హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లదకుంట, వీణవంక మండలాల పరిధిలో ఎన్నికల సిబ్బంది ఉదయం 5.30 గంటలకే అన్ని కేంద్రాలలో ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించారు. ఉదయం 7గంటలకు అన్ని గ్రామాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలు ప్రారంభమయ్యాయి. మొదటి రెండు గంటల పాటు మందకోడిగా సాగినప్పటికి క్రమక్రమేన ఇండ్ల నుండి పోలింగ్ కేంద్రాలకు స్త్రీలు, పురుషులు, వృద్దులు, నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతి, యువకులు, వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జమ్మికుంట జిల్లా పరిషత్ బాలికల పాఠశాల వద్ద ఒక పార్టీకి చెందిన వ్యక్తి ఆంజనేయ స్వామి మాలధరించిన డ్రెస్‌కోడ్‌లో ఉండి, మాల వేసుకోకుండానే భక్తుడిగా చలామణి అవుతూ, ఒక పార్టీకి చెందిన గుర్తును ఓటర్లకు చూపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు పట్టుకుని, పోలీసులకు అప్పగించారు. హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన భార్య శాలినిరెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి వీణవంక ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. హుజురాబాద్ కా ంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్‌బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి, సింగాపూర్ తన సొంత గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బిసి కమీషనర్ చైర్మన్ వకుళాభరణ కృష్ణమోహన్‌రావు, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు బండ శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక శ్రీనివాస్‌లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీణవంక మండలంలో రెండు చోట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన వారు డబ్బులు పంచుతున్నారని ఫిర్యాదు రావడంతో, సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు 25వేల రూపాయల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్‌నేత ఓడితల ప్రణవ్‌లు ఆయా మండలాలలో ఎన్నికల సరళిని పొద్దంత గ్రామాలు తిరిగి పరిశీలించారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, సిఐలు వరంగంటి రవి, కిషోర్, బొల్లం రమేష్‌ల ఆధ్వర్యంలో పోలీస్ గస్తీ బృందాలు ఐదు మండలాల పరిధిలో సుడిగాలిలా పర్యటించారు. సాయం త్రం 5గంటల వరకు ఓటు వెయ్యడానికి క్యూలైన్‌లో ఉండే ఒటర్లకు అయిపోయేంత వరకు పోలింగ్ కొనసాగింది. హుజురాబాద్ నియోజకవర్గంలో 68.92 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. హుజురాబాద్‌లో పురుషులు 21,321మంది, స్త్రీలు 22,305మంది ఓటు హక్కు వినియోగించుకోగా, జమ్మికుంటలో 20,724 మంది పురుషులు, 20620మంది స్త్రీలు ఓటు వేసారు. ఇల్లందకుంటలో 9,348మంది పురుషులు, 9,500మంది స్త్రీలు ఓట్లు వేసారు. కమలాపూర్‌లో 18,432మంది పురుషులు, 1,931మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తంగా పరిశీలిస్తే, 85,124మంది పురుషులు, 87,483మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా నియోజకవర్గంలో 1లక్షల, 72వేల 607ఓట్లు పోలైనట్లు 73.66శాతం పోలీంగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

# సిరా చుక్క పవర్ చరిత్ర (ఎట్‌ది రేట్ ఆఫ్)1962

***జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:***

ప్రజాస్వామ్య ఎన్నికలలో వార్డు సభ్యుడు మొదలుకుని, పార్లమెంట్ సభ్యుడి ఎన్నిక వరకు జరిగే, అన్ని సాదారణ ఎన్నికలలో బోగస్ ఓట్లు.. రీసైక్లింగ్ ఓట్లను అరికట్టడానికి ఎన్నికల సంఘం 1962లోనే సిరా చుక్క వేలుకు అంటించే సూత్రాన్ని ఆనాటి నుండే అమలులోకి తెచ్చింది. ఈ సిరాను కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ ఆండ్ వార్నిష్ కంపెనీ తయారు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 1962లో ఈ సిరాచుక్క ఉత్పత్తి కోసం, ఈ కంపెనీకి షరతులతో కూడిన అనుమతులు ఇచ్చింది. భారతదేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన, ఇక్కడి నుండే గుర్తుగా పెట్టే ఈ సిరాను సరఫరా చేస్తున్నారు. ఈ సిరాలో, 7.25శాతం సిల్వర్ నైట్రేట్ కెమికల్ ఉంటుంది. భారత ప్రభుత్వం 2006 ఫిబ్రవరి 1వ తేది నుంచి, ఓటు వేసే ప్రతి పౌరునికి ఎడమచేతి చూపుడువేళు గోరు పైభాగం నుంచి, కింది వరకు ఈ సిరాను వేస్తున్నారు. మన దేశంలో తయారవుతున్న ఈ సిరా చుక్క ఓటు వేసిన వ్యక్తులను తక్షణమే గుర్తిస్తుంది. మరో వ్యక్తి పేరుమీద, దొంగ ఓట్లు వెయ్యకుండా ఈ గుర్తు పట్టిస్తుంది. మన దేశంలో తయారవుతున్న ఈ సిరా ప్రపంచంలోని సుమారు 29దేశాల పైచిలుకు దేశాలకు సరఫరా చేస్తున్నారు. ఒక్క సిరా చుక్క బాటిల్ 500-700మందికి గుర్తుగా వేసే అవకాశం ఉంటుంది. ఇంత న్యాణత కల్గిన సిరా చుక్కను మన దేశంలో గానీ, బయట దేశాలలోగానీ ఇంత వరకు నాణ్యతగా తయారు చేయలేకపోయారు. ఒక్కసారి పెట్టిన సిరా చుక్క గుర్తు నెల రోజుల నుండి నాలుగు మాసాల వరకు చెరిగిపోకుండా గోరుపైన అలాగే ఉంటుంది. మరి ఓట్లు వేసిన రోజు మన చూపుడు వేలుపై పెట్టే సిరా చుక్క చరిత్ర మములుది కాదు.. సుమా..!



# భారీ బందోబస్తు మధ్య పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- పెద్దపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సిపి**

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

పెద్దపల్లి పార్లమెంట్‌లో భారీ బందోబస్తు మధ్య పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం ముగిశాయని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని పెద్దపల్లి పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సిపి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ అనేది ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని, ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సిపి వెంట స్పెషల్ బ్రాంచి ఏసిపి రాఘవేంద, పెద్దపల్లి సిఐ కృష్ణ తదితరులున్నారు.




## ఓటర్లకు డబ్బులు పంచుతున్న బిజెపి, బిఆర్ఎస్ నాయకుల పై కేసు నమోదు

***వీణవంక, ప్రభాత వార్త:***

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి నేత రామిడి ఆదిరెడ్డి అదే గ్రామంలో డబ్బులు పంచుతుండగా సమాచారం అందుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్ ఇంచార్జీ వడ్లకొండ ఐలయ్య అతనిని పట్టుకొని 11,000 రూపాయలు స్వాధీనం చేసుకొని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి సోమవారం తెలిపారు. అదే విధంగా ఎలబాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత ఊట్ల దేవయ్య అదే గ్రామంలో ఓటర్లకు డబ్బులు పంచుతుండగా సమాచారం అందుకొని అతడి నుండి 14000 రూపాయలు స్వాధీనం పరచుకోని ఆ వ్యక్తిపై పోలీస్ స్టేషన్ కు తరలించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్

***వీణవంక, ప్రభాత వార్త:***



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చంద లచ్చవ్వ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా ఎన్నికల పర్యవేక్షణలో ఉన్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ తమ నాయకుల ద్వారా సమాచారం అందుకొని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దంపతులకు సహాయక చర్యలు చేపట్టిన ప్రణవ్

***జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:***



తన స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కారులో బయలుదేరిన దంపతులు కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న సంఘటనలో గాయపడ్డ భార్యభార్తలను కాంగ్రెస్‌పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సహాయక చర్యలు చేపట్టారు. జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలోని మూల మలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. వరంగల్ నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం బేగం పేట్ గ్రామానికి ఓటు వేయడానికి కారులో ప్రయాణిస్తున్న శ్రీనివాస్ రమ దంపతులతో పాటు చిన్న పాప ప్రమాదంలో గాయపడ్డారు. ప్రణవ్ వావిలాల గ్రామంలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వస్తున్న దారిలో ప్రమాదం జరిగిన సంఘటన చూసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ప్రమాదంలో గాయపడిన వారికి సహాయక చర్యలు చేపట్టారు. 108 కు కాల్ చేసి అంబులెన్స్ ను రప్పించారు. బాధితులను మెరుగైన వైద్యం కోసం వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తన ఉదారతను చాటుకున్నారు.

## యైటింక్లయిన్‌కాలనీలో పోలింగ్ ప్రశాంతం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ యైటింక్లయిన్‌కాలనీ పట్టణ పరిధిలో పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. కాలనీలోని సింగరేణి పాఠశాల, శాంతినికేతన్, బచ్పన్, స్పందన మోడల్ స్కూల్, అల్లూరుప్రభుత్వ పాఠశాల, పెంచికల్‌పేట ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాటు చేసిన బందోబస్తు చర్యలను గోదావరిఖని ఎసిపి మడత రమేష్ పరిశీలించారు.

## సుల్తానాబాద్‌లో ప్రశాంతంగా పోలింగ్

### - 204 బూత్‌లలో మోరాయించిన ఈవిఎం మిషన్స్



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి సోమవారం జరిగిన పోలింగ్ సుల్తానాబాద్ మండలంలో ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఉదయం నుంచి మందకోడిగా సాగిన పోలింగ్ సాయంత్రం ముగిసే వరకు సుల్తానాబాద్ మండలంలో పోలింగ్ ఎక్కువ శాతం నమోదు అయ్యింది. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ పట్టణంలోని ప్రభుత్వ



జూనియర్ కళాశాల పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. మండలంలోని శ్రీరాముల పల్లిలో పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య పోలింగ్ సరళిని పరిశీలించారు. పట్టణంలోని గాంధీనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో 9వ వార్డు 204 బూత్ నెంబర్‌లో దాదాపు 2గంటల పాటు ఈవిఎం మిషన్ మెరాయించింది. దీంతో ఓటర్లు



తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నిజాంబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం నిజాంబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి, భార్య అహల్య,తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్నారు.పెద్ద కుమారుడు రామచంద్రరెడ్డి హరిత బాలకృష్ణ రెడ్డి,హిన, చంద్రకృష్ణారెడ్డి,చరిష్మా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత విలువైన దని ప్రతి ఒక్కరూ బాద్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.కులాల మతాల పేరుతో పార్టీలు,సిచ్చులు పెట్టడం సరికాదని దేశ్ ఐక్యత కోసం కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు.దేశం సమైక్యంగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని కులాల మతాల పేరుతో రెచ్చగొట్టి లబ్ది పొందాలని చూడకూడదని దేశంలో పార్టీలు ఇలాంటి అవకాశాలు వినియోగించుకుంటూ ఓట్లు పొందాలని చూడడం ఎంత వరకు సమంజమన్నారు.ఈ ఎన్నికలు ఆత్మీయతకు అహంకారం మద్యన జరుగుతున్న ఎన్నికలని నిజాంబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజలు ఆలోచించి ఓట్లు వేస్తారని పేర్కొన్నారు.

## స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగంచుకున్న ఎంపీపీ



ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి పార్లమెంటుకు సోమవారం జరిగిన ఎన్నికల్లో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావులు సుల్తాన్‌పూర్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సుల్తాన్‌పూర్ ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న వ్యతిరేకత టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు అనుకూలంగా ఉంటుందన్నారు. వీరి వెంట మాజీ ఎంపిపి లక్ష్మణ్ సుధాకర్‌రావు,సమ్మయ్య,శ్రీనివాస్‌గౌడ్,సంజీవరావు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం పలు గ్రామాల్లో సోమవారం రోజున జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జూలపల్లి మండలంలోని 24 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య మహిళలు 11,117,పురుషులు 10847,మొత్తం 21964 ఓటర్లు ఉండగా ప్రస్తుతం మండలం మొత్తంలో 16,196 ఓటుల్ల పోలింగ్ అయ్యాయి. పోలింగ్ శాతం 73,74 నమోదయిందని తహసీల్దార్ బషీరుద్దీన్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు

### - మండలంలో 72,98/ పోలింగ్ నమోదు



ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి పార్లమెంటుకు సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 6 గంటలకు మాకు పోలింగ్ నిర్వహించి ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించారు. మండలంలో 12 గ్రామాల్లో ఉన్న 22 పోలింగ్ బూతులలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దపల్లి జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఎలిగేడు పోలింగ్ బూత్ ను పరిశీలించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఎలిగేడులోని పోలింగ్ బూతులు పరిశీలించి ఎన్నికల సరళిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో 72.98శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## పిడుగుపాటుకు ఎద్దు మృతి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన రైతు బీరం లింగారెడ్డి కి చెందిన ఎద్దు ఆదివారం కురిసిన వర్షానికి పిడుగు పడి మరణించింది. ఎద్దు 40,000 ఉంటుందని బాధితులు తెలిపారు. బాధితుని ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తన ఓటు హక్కును వినియోగించుకున్న జెడ్పిటిసి లక్ష్మణ్



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం,తన స్వగ్రామమైన తేలుకుంట గ్రామంలో సోమవారం రోజున ఓటు హక్కును వినియోగించుకున్న జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఈ సందర్భంగా జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ వస్తుందని పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారీతో విజయం సాధింబోతున్నారని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టం హనుమంతు రెడ్డి,మాజీ సర్పంచ్ పొల్లు శ్యామ్,కాంపల్లి స్వామి,సందనవేని అంజి,బొద్దుల సాయినాథ్,మంద రాములు,చిప్ప వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలు




కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలో పార్లమెంట్ ఎన్నికలు సోమవారం జరిగాయి. గ్రామాలలో 41 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉదయం 7 గంటల నుండి ప్రజలు ఓటు వేయడానికి బారులు తీరారు. మధ్యాహ్నం ఉష్ణోగ్రత ఎక్కువ కావడం వల్ల మందకోడిగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారిగా పార్లమెంట్ ఎన్నికలలో మేము ఓటు వేసినందుకు గర్వపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగంచుకోవాలని యువతులు ఈ సందర్భంగా వినియోగించుకొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. కాగా మండల కేంద్రంలోని పోలింగ్ బూతులను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ,పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావులు పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ జహిత్ పాషా,అంగవైకల్య ఓటరుకు తోపుడు బండి నీ నెట్టుకుంటూ పోలింగ్ బూత్ వద్దకు తీసుకుపోయారు.మొత్తం 33432 ఓటర్లు ఉన్నారు. మండలంలో పోలింగ్ కేంద్రాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మానకొండూర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### 77శాతం పోలింగ్...ఓటుహక్కును వినియోగించుకున్న ప్రజలు,ప్రజాప్రతినిధులు

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలు 71శాతం పోలింగ్ అయినట్లు సోమవారం అధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని గన్నేరువరం, శంకరపట్నం, మానకొండూర్ మండలాల్లో ఉదయం పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు వెంటనే స్పందించి ఈవీఎంలను మరమ్మత్తులు చేయడంతో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో 316పోలింగ్ బూత్‌లను అధికారులు ఏర్పాటుచేశారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక వాహనాలను అధికారులు ఏర్పాటుచేశారు. ఉదయం 9గంటలకు 10.06శాతం, మధ్యాహ్నం ఒంటిగంటక వరకు 49శాతం, 3గంటలవరకు 62శాతం, ఎన్నికల సమయం ముగిసే వరకు 77శాతం ఎన్నికలు పోలింగ్ అయినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీస్



అధికారులు భారీ బందోబస్తు చేశారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి క్యూలో నిలబడ్డారు. అనంతరం ఏర్పాటుచేసిన వాహనాలలో ఈవీఎం బాక్స్‌లను సాయంత్రం కరీంనగర్‌కు బందోబస్తు మధ్య తరలించారు. మండల అధికారులు పోలింగ్ కాంద్రాల వద్ద ఏర్పాట్లు అంతంత మాత్రంగానే ఏర్పాటు చేశారని ఓటర్లు ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## సిబిఎస్ఇ ఫలితాల్లో నవోదయ ముందంజ

*చొప్పదండి ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి గ్రామములోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24 సంవత్సరంనకు గాను 10,12 తరగతి విద్యార్థులు సిబిఎస్ఇ ఫలితాల్లో సత్తా చాటి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత విజయ దుందింబి మోగించారు. 10వ తరగతిలో రిషిది మాదసి 483/500, వర్షత్ మెరుగు 483/500 లతో మొదటి ర్యాంకు సాధించారు. దీరజ్ బొల్లు 482/50, రెవంత్ గౌడ్ 482/500 రెండవ ర్యాంకు సాధించగా ధానుస్ మచ్చ 478/ 500 మూడవ ర్యాంకులు సాధించారు. తెలుగులో 100 మార్కులకు గాను 100 మార్కులు 6గురు విద్యార్థులు సాధించారు. గణిత శాస్త్రములో 100 మార్కులకు గాను 100 మార్కులు7 గురు విద్యార్థులు, సాంఘిక శాస్త్రము 100 మార్కులకుగాను 100 మార్కులు 2 ఇద్దరు విద్యార్థులు, 12వ తరగతిలో సిద్ధార్థ కర్రె 470/500 మొదటిర్యాంకు, గణేష్ 461/ 500 రెండవ ర్యాంకు, కేదారిశ్వర క్రిష్ణ 450/ 500 మూడవ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ పి. మంగతయారు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిఆల్ విద్యాలయ సిబ్బంది అభినందించారు. విద్యాలయ ప్రగతి కొరకు పాటు పడిన విద్యాలయ సిబ్బందికి అభినందనలు అభివృద్ధికి సహకరించిన ఉన్నత అధికారులకు జిల్లా కలెక్టర్‌కు మీడియా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## గంగాధరలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

*గంగాధర,ప్రభాతవార్త.*

గంగాధర మండలంలోని గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 6గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం ఆరుగంటలకు ముగిసింది. గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,గంగాధర జెడ్‌పిటిసి సభ్యురాలు పుల్కం అనురాధ నర్సయ్య దంపతులు మండలంలోని ర్యాలపల్లి గ్రామంలోని కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గ్రామాలలో ఓటింగ్ సరళి కొట్ల నర్సింహులపల్లిలో 699 ఓట్లకు గాను 559 ఓట్లు పోలయ్యాయి,కాసారంలో మొత్తం ఓట్లు 532,మల్లాపూర్‌లో 1305 ఓట్లకు గాను 1005,కొండయాపల్లిలో 790ఓట్లకు గాను 590 వెంకటాయ పల్లిలో 827 ఓట్లు, కాచిరెడ్డిపల్లిలో 814 ఓట్లు పోలయ్యాయి, చర్లపల్లిలో





76శాతం బూర్గుపల్లిలో మొత్తం 2040 ఓట్లకు గాను 1590 ఓట్లు పోలయ్యాయి.నాగిరెడ్డిపూర్‌లో 1532 ఓట్లకు గాను 1092 ఓట్లు పోలై, 71శాతంగా నమోదు అయింది. తాడిజెర్రిలో 987ఓట్లకు 783 ఓట్లు మొత్తం గ్రామాల ఓటింగ్ సరళి దాదాపు 70 శాతం పైగా నమోదు అయినట్లు అంచనా. పోలింగ్ ప్రారంభం నుండి మహిళలు యువకులు ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన కాంగ్రెస్ అభ్యర్థి

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిదిలోని కొలిమికుంట గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈమేరకు పోలింగ్ సరళిని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నెరుమాట్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల సురేష్, పంజాల బొందిగౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, ఎగ్లోల్లపు రాజు గౌడ్, చొక్కల్ల లక్ష్మణ్, ఆకుల తిరుపతి, బందరపు సత్యం, విశ్వస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కవ్వంపలి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి,జివిఆర్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



పార్లమెంట్ ఎన్నికలలో సోమవారం మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన సతీమణి డాక్టర్ అనురాధ తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. అలాగే మానకొండూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, వేగురుపల్లిలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల ప్రజలు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాల్లోకి తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపీ పార్టీ నేతలు తమ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న టిఆర్ఎస్ నాయకులు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో సోమవారం ఎంపి ఎలక్షన్ ల సందర్భంగా మాజీ ఎంపి జోగినిపల్లి సంతోష్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగామం కొదురుపాక హైస్కూల్ లో ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జడ్‌పిటిసి కత్తెరపాక ఉమా కొండయ్య, వైస్ ఎంపిపి కొనుగటి నాగయ్య, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నలగొండ అనిల్ కుమార్ గౌడ్, కిషన్ తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## గంభీరావుపేట మండలంలో ప్రశాంతంగా పోలింగ్

### ఓటు హక్కు వినియోగించుకున్న నాస్కాబ్ చైర్మన్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంబీరావుపేట మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా 36340 మంది ఓటర్లు ఉండగా ఆయా గ్రామాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎస్సై రామ్మోహన్‌తో పాటు పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు తనయుడు సాకేత్‌రావులతో కలిసి సొంత గ్రామమయిన గజసింగవరంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మొదటిసారి ఓటు వేసిన యువతులు

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

లోక్‌సభ ఎన్నికల్లో తిమ్మాపూర్ మండలం సుభాష్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని 158 వ నంబర్ పోలింగ్ బూత్‌లో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువతులు.చాలా ఆనందంగా ఉందని అన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న రసమయి

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*



లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని అలుగునూర్‌లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.అలుగునూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలోని 137 వ నంబర్ పోలింగ్ బూతులో ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అన్నారు.

## పోలింగ్ కేంద్రాల సందర్శన

*నార్కట్‌పల్లి, మే 13,(ప్రభాతవార్త*



మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొరివి శంకర్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు లింగాల వీరయ్య, నడింపల్లి శ్రవణ్ కుమార్, మేడపైన శ్రీనివాస్, యాదవ్ బూత్ అధ్యక్షులు జింకల లింగస్వామి, బొజెడ రామలింగం, మండల నాయకులు సురిగి నాగరాజు, లింగాల రమేష్, పానుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న జడ్పీ చైర్మన్

*నార్కట్‌పల్లి, మే 13,(ప్రభాతవార్త*



మండలంలోని నక్కలపల్లిలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఓటు హక్కుని తన సతీమణి బండ పద్మ గారితో కలిసి వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో పోలింగ్ సరళిని సమీక్షించారు.

## ఓటులేకపోవడంతో నిరాశతో వెనుదిరిగిన మహిళ

*డిండి, మే 13,(ప్రభాతవార్త*



డిండి మండలకేంద్రానికి చెందిన గిరమోని జగతమ్మ అనే మహిళ ఓటువేసేందుకు పోలింగ్ కేంద్రానికి రాగా పోలింగ్ అధికారులు ఓటు లేదని సమాధానం ఇవ్వడంతో ఆ మహిళ నిరాశతో వెనుదిరిగింది. వివరాల్లోకి వెళితే మండలకేంద్రానికి చెందిన గిరమోని జగతమ్మ అనే మహిళ 142వ పోలింగ్ బూత్‌లో ఓటువేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చింది. అయితే ఆమెకు గ్రామంలోని బూత్‌లెవల్ సిబ్బంది పోలింగ్ చిట్టీను అందజేశారు. అందులో ఓటు సీరియల్ నెంబర్, తదితరర వివరాలు ఉన్నాయి. కానీ ప్రిసైడింగ్ ఆఫీసర్ వద్ద ఉన్నటువంటి ఓటర్ లిస్టులో డిలీట్ అని ఉండడం చేత వాళ్ళు ఓటు వేసేందుకు నిరాకరించారు. దీంతో ఆమె నిరాశతో వెనుదిరిగింది.

## ఓటు హక్కును వినియోగించుకున్న నూనె వెంకటస్వామి

*చిట్యాల,మే 13, (ప్రభాతవార్త*

భువనగిరి పార్లమెంటు స్థానానికి బిఎల్ఎఫ్ పార్టీ తరపున పోటీలో ఉన్నటువంటి నూనె వెంకటస్వామి చిట్యాల మున్సి పాలిటీలోని 98వ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరు తమ విధిగా భావించాలన్నారు.



## చిట్యాల మండలంలో 79.23 శాతం పోలింగ్

*చిట్యాల,మే 13, (ప్రభాతవార్త*

చిట్యాల మండలంలో 23,555 మంది పురుష ఓటర్లు 23,947 మహిళా ఓటర్లతో కలిపి మొత్తం 47,502 మంది ఓటర్లు ఉన్నారు. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఉదయం 9 గంటల వరకు 5175 మంది ఓటర్లతో 10.89% నమోదు కాగా, 11 గంటల వరకు 13,741 ఓటర్లతో 28.93% ఓటింగ్ నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 22,148 మంది ఓట్లతో 46.63 శాతం నమోదయింది. మూడు గంటల వరకు 29వేల 729 ఓట్లతో 62.58 శాతం పోలింగ్ నమోదయింది. సాయంత్రం ఐదు గంటలకు 35,187 ఓట్లతో 74.07% పోలింగ్ నమోదయింది. పోలింగ్ పూర్తి అయ్యే సరికి 79.23 శాతం పోలింగ్ జరిగింది.

## రవీంద్రకుమార్‌కు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

*నార్కట్‌పల్లి, మే 13,(ప్రభాతవార్త*



నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ తండ్రి కానీలాల్‌నాయక్ మృతి బాధాకరమని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. దేవరకొండలోని వారి నివాసం వద్ద కనిలాల్ గారి పార్థివ దేహంకి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్

*చింతలపాలెం మే 13 (ప్రభాతవార్త*



మండలంలో సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉదయం 7గం.ల నుండి సాయంత్రం 6 గం.వరకుపోలింగ్ నిర్వహించారు. వృద్దులు, వికలాంగులు మండలపరిధిలో మొత్తం 36 పోలింగ్ కేం ద్రాల్లో బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం సాయంత్రం 6గం.వరకు 79.23 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 26,530 మంది ఓటర్లు ఉండగా 21,021 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. పురుషులు 10,383 మంది, మహిళలు 10,638 మంది ఓట్ల పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.

## శాలిగౌరారం మండలంలో ఎన్నికలు ప్రశాంతం

*శాలిగౌరారం (ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలంలో ఎన్నికలు సజావుగా జరిగాయి. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తన స్వగ్రామమైన శాలిగౌరారంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాట్లాడుతూ.. ఈవీఎంల వరుస సక్రమంగా లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానన్నారు. వాటిని సరిచేయాలని ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. మండలంలో దాదాపు 75 శాతం పోలు అయ్యాయి. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఎన్నికల అధికారులు తెలిపారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న చెరుపల్లి

*చిట్యాల,మే 13, (ప్రభాతవార్త*



సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు దంపతులు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ఓటు అనేది సామాజిక హక్కుని దాని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

*నాగారం, మే 13, (ప్రభాతవార్త :*



నాగారం మండల పరిధిలోనీ అన్ని గ్రామాలలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినాయి. ఎన్నికల అధికారులు పోలీసులు పటిష్టమైన బందోబస్తు మధ్య ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 24246 ఓట్లకు గాను 17430 ఓట్లు పోలయినాయి. మహిళలు 8624 పురుషులు 8804 థర్డ్ జెండర్ 02 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలాల మొత్తం 71.89 శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎస్సై వెంకట్ రెడ్డి చాకచక్యంగా వ్యవహరించి పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ సమస్యాత్మక గ్రామాలలో కూడా ఎటువంటి గొడవలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.



## నకిరేకల్ నియోజకవర్గంలో 77.08శాతం పోలింగ్

*నకిరేకల్, మే 13,(ప్రభాతవార్త*



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నకిరేకల్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సోమవారం జరిగిన ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో 2,53,785ఓట్లకు గాను 1,95,620ఓట్లు పోలయ్యాయి. మొత్తం 77.08శాతం ఓట్లు నమోదయ్యాయి. నకిరేకల్, కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల,రామన్నపేట మండలాల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగింది. నకిరేకల్ మండలంలో50,349ఓట్లుకు గాను 37,466ఓట్లు పోలై 74.41శాతం నమోదు కాగా,కట్టంగూర్ మండలంలో 37,207ఓట్లుకు గాను 29,071ఓట్లు పోలై 78.13శాతం నమోదు కాగా,నార్కట్‌పల్లి మండలంలో43139ఓట్లుకు గాను 33,401ఓట్లు పోలై 77.43శాతం నమోదు కాగా,చిట్యాల మండల మండలంలో 47,502ఓట్లుకు గాను 37,636 ఓట్లు పోలై 79.23శాతం నమోదు కాగా,రామన్నపేట మండలంలో 44,800ఓట్లుకు గాను 35,014ఓట్లు పోలై 78.16శాతం నమోదు అయింది.

# సాగర్‌లో ప్రశాంతంగా పోలింగ్







- నియోజకవర్గంలో నమోదైన 74.4 శాతం పోలింగ్

- పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మాజీ సీఎల్‌పీ నేత జానారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మే 13:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలో స్వల్ప సంఘటనలు మినహా సోమవారం నిర్వహించిన లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును సాఫీగా వినియోగించుకున్నారు. లోక్‌సభ ఎన్నిజకలు ఉదయం 7గంటలకు ప్రారంభం కాగా 8గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. సాయంత్రం 6 టంటల లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారందరినీ ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. ఉదయం కొంత మందకొడిగా సాగినా మధ్యాహ్నం పుంజుకుంది. నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 2,36,484 మంది ఓటర్లు ఉండగా అందులో 1,15,852 మంది పురుషులు, 1,20,611 మంది స్త్రీలు, 21 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. లోక్ సభ ఎన్నికల్లో సాగర్ నియోజకవర్గవ్యాప్తంగా 74.4 శాతం పోలింగ్ నమోదైయింది. సాగర్ నియోజకవర్గం పరిధిలోని హాలియా పట్టణంలో 161 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మోరాయించడంతో కొద్ది సేపు పోలింగ్ అలస్యం అయింది. అతరువాత ఎన్నికల సిబ్బంది ఈవీఎంను మార్చి కొత్త ఈవీఎంను ఏర్పాటు చేయడం వల్ల పోలింగ్ యధావిధిగా కొనసాగింది. పెద్దవూర మండలంలోని రామన్నగూడెం 81 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మోరాయించడం వల్ల 20నిమిషాల పాటు పోలింగ్ అలస్యం అయింది. నిడమనూరు మండలంలోని బంకాపురం గ్రామంలో 87వ పోలింగ్ బూత్‌లో ఈవీఎం పనిచేయకపోవడం వల్ల అరగంట అలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సరళిని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ హాలియా, నిడమనూరు, త్రిపురారం మండలాలకు వెళ్లి పోలింగ్ శాతాన్ని తమ అనుచరులను అడిగి తెలుసుకున్నారు. నాగార్జునసాగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, అయన సతిమిణి సుమతితో పాటు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ఓటు వేయగా, ఇబ్రహీంపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, తన తల్లి నోముల లక్ష్మి కలిసి ఓటు వేశారు.

# ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే వీరేశం

*చిట్యాల/కట్టంగూర్,మే 13, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ సరళిని సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కట్టంగూర్ మండలకేంద్రంతోపాటు అయిటిపాముల, చిట్యాల పట్టణంలో పరిశీలించారు. పోలింగ్ బూతుల వద్ద ఉన్న పార్టీ నాయకులను కలిసి మాట్లాడారు. ఓటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ నాయకులు ఎద్దులపురి కృష్ణ, పాటి మాధవరెడ్డి, జయారపు శివప్రసాద్, ఇమ్మడి వెంకన్న, సాగర్ల గోవర్ధన్, దామనూరి అశోక్ తదితరులు ఉన్నారు.

**కట్టంగూర్‌లో....** అదేవిధంగా కట్టంగూర్ మండలంలో జరిగిన పర్యటనలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్,



పట్టణ కా ంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజు, రెడ్డిపల్లి వీరస్వామి, యర్కల లక్ష్మీనారాయణ, ముక్కాముల శేఖర్, ఐతగోని నర్సింహ, చెరుకు సైదులు, గోశిక అంజన్‌కుమార్, గుండు పరమేష్, బుచ్చాల వెంకన్న, గుండు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదారంలో మోడల్ పోలింగ్ కేంద్రం

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మాధవరంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎలక బిందు ఆమె ఓటును మోడల్ పోలింగ్ కేంద్రాల్లో సద్వినియోగం చేసుకోవడం జరిగింది. అధికారులు కట్ చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం పలువురు చూపారులను ఆకట్టుకుంది. జాతీయ రహదారి వెంట ఉండడంతో ప్రయాణికులకు ఆశ్చర్యానికి గురిచేసింది. వచ్చిన ఓటర్లకు సైతం సదుపాయాలు ఏర్పాటు చేయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

*నార్కట్‌పల్లి, మే 13,ప్రభాతవార్త*

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బైరెడ్డి కర్ణకర్‌రెడ్డి, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, చిరుమర్తి తనయుడు చిరుమర్తి మనోజ్ తదితరులు ఉన్నారు.



## పోలింగ్ ప్రశాంతం

*మర్రిగూడ,13మే,ప్రభాతవార్త:*

మండలంలో సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. భువనగిరి పార్లమెంటరీ ఎన్నికలనఎ మండలంలో మొత్తం 34 పోలింగ్ బూతులు ఉండగా, 30,289 మంది ఓటర్లు ఉన్నారు.14967 మంది పురుషులు, 15322 మంది స్త్రీలు ఉన్నారు.ఇందులో 24664 ఓట్లు పోలయ్యాయి.12449 మంది పురుషులు,12215 మంది స్త్రీలు పాల్గొన్నారు. మండలంలో 81.43 శాతం నమోదు అయ్యింది. మర్రిగూడ తహసీల్దార్ బక్క శ్రీనివాస్ పర్యవేక్షణలో డిప్యూటి తహసీల్దార్ తారక రామన్,ఎంపిడివో జి.సి మున్నయ్య , ఎస్ఐ రంగారెడ్డిల సమక్షంలో మండలంలో మొత్తం 170మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటింగ్‌లో మహిళలదే ఆధిక్యం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

సోమవారం నల్లగొండ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో పోలైన ఓట్లలో మహిళలు పరుషుల కంటే అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వము స్వచ్ఛంద సంఘాలు ఓటు విలువపై ఓటు వేయడంపై పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం పెరిగిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ అవగాహన కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్నారు. కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నియోజకవర్గంలో మొత్తం 2,41,587 ఓట్లకు గాను 1,84,251 ఓట్లు పోలైనట్లు తెలిపారు. వీటిలో పురుషుల ఓట్లు 90,528 కాగా మహిళలు 93,736 మంది అని ఆయన తెలిపారు. ట్రాన్స్ జెండర్లు ఏడుగురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోలింగ్ బూత్‌లోకి మొబైల్ తీసుకుని వెళ్లిన వ్యక్తిపై కేసు నమోదు

*మునగాల ప్రభాతవార్త:*

మునగాల మండలంలోని నేలమర్రి గ్రామంలో పోలీంగ్ బూత్‌లోకి మొబైల్ తీసుకెళ్లిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై అంజిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నేలమరి గ్రామానికి చెందిన పల్లేటి గోపి గ్రామంలో 51వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఓటు వేయడానికి వెళ్లేటప్పుడు పోలింగ్ బూత్‌లోకి మొబైల్‌ని తీసుకొని వెళ్లి వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశాడు. సంబంధిత పోలింగ్ కేంద్ర పిఓ కొత్తపల్లి బెంజిమెన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## తిరుగు ప్రయాణం పట్టిన ఆంధ్ర ఓటర్లు

*మునగాల ప్రభాతవార్త:*



ఆంధ్ర రాష్ట్రంలో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్యే, ఎంపీ ఓటు హక్కు వినియోగించుకొని తిరుగు ప్రయాణం పెట్టడం జరిగింది. వివరాల్లోకెళ్తే హైదరాబాదులో ఉన్న ఆంధ్ర ఓటర్లు శని ఆదివారలు సెలవు కావడంతో ఆంధ్ర చేరుకున్నారు. సోమవారం ఓటు హక్కును వినియోగించుకొని ప్రయాణం చేస్తుండటంతో జాతీయ రహదారి ఒకసారి రద్దీగా మారింది. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం వాటిల్లకుండా సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్‌లో వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. అనంతరం జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, ఏఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిండి మండలంలో 71శాతం పోలింగ్

*డిండి, మే 13,ప్రభాతవార్త*

డిండి మండలవ్యాప్తంగా సోమవారం నిర్వహించిన పోలింగ్‌లో 71శాతం నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు వివరించారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగింది. ఈసందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు. అదేవిధంగా మండలకకేంద్రంలో67.41శాతం నమోదు అయింది. పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో, మండలకేంద్రంలో తమ ఓటుహక్కును వినయోగించుకున్నారు.

# బీబీనగర్ మండలంలో ప్రశాతంగా ముగిసిన పోలింగ్







పెద్దఎత్తున ఓట్లు వేసిన జనం

**83.50 శాతం పోలింగ్ నమోదు**

*బీబీనగర్, మే 13 ప్రభాతవార్త*

భువనగిరి పార్లమెంట్ నియోజవకర్గ ఎన్నికల్లో భాగంగా బీబీనగర్ మండలంలో సోమవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండలంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ నర్సింహారెడ్డి, ఎస్ఐ రమేష్‌లు తెలిపారు. మండలంలో 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించు కున్నారు. మండలంలో మొత్తం 42134 మంది ఓటర్లు ఉండగా 35183 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 17635 మంది, మహిళలు 17548 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తం 83.50 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటి సదుపాయం తదితర మౌళిక సదుపాయాలను కల్పించారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవిఎంలకు సీల్ వేసి భద్రతా దళాల మధ్య స్ట్రాంగ్ రూములకు తరలించారు. బ్రహ్మణపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గూడూరులో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి, వెంకిర్యాలలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీబీనగర్‌లో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రంగాపురంలో బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా॥వికాస్ బాటియా తన ఓటు హక్కును వినియోగించు కున్నాడు. రాయరావుపేటలో ఎంపిపి యర్కల సుధాకరర్‌గౌడ్, నెమరుగొమ్ములలో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, అన్నంపట్లలో రైతు సమన్వయ సమితి మాజీ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. కాగా పలు పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి ఎన్నికల సరళిని సమీక్షించారు. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంతో పాటు బూడిద భిక్షమయ్యగౌడ్, చింతల వెంకటేశ్వర్‌రెడ్డిలు రహీంఖాన్‌గూడెంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

# ఆంధ్రాలో ఓట్లు ముగియగానే హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం

భారీగా వాహనాల రద్దీ..



**చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సోమవారం నిర్వహించిన 2024 ఎంపీ, ఎమ్మెల్యే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న సీమాంధ్రులు గత మూడు రోజుల క్రితం ఉత్సాహం చూపుతూ భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నారు. సోమవారం ఎన్నికలు ముగియగానే తిరగి హైద్రాబాద్‌కు భారీ ఎత్తున వాహనాలను తిరుగుముఖం పట్టాయి. దీంతో రాజదాని సమీపంలోని చౌటుప్పల్‌లో జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించేందుకు జాతీయ రహదారిపై వాహనాలు సజావుగా వెళ్లేందుకు తంగడపల్లి చౌరస్తా వద్ద రోడ్డు క్రాసింగ్‌ను మూసివేసి పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రశాంత వాతావరణంలో పోలింగ్

*చండూరు,13మే,ప్రభాతవార్త:*



పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగగా, ఉదయం చండూరు మున్సిపాలిటీలోని అన్ని బూత్‌లలో ఓటర్లు బారులు తీరారు. మద్యాహ్నం 2 గంటల వరకు ఎండ ఎక్కువగా ఉండటంతో బూత్‌లకు ఎక్కువగా రాలేకపోయారు. మండలంలోని అన్ని గ్రామాలలోని వికలాంగులు, వృధ్దులు వాతావరణం చల్లబడటంతో ఓటు వినియోగించుకునేందుకు వీల్ చైర్లలో, సహాయకులతో బూత్‌లకు వెళ్లారు. సాయంత్రం మూడు గంటల వరకు చండూరు మండలంలో 65 శాతం ఓటింగ్ జరిగిదని అధికారులు తెలిపారు. చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాతంగా ముగిసిన పోలింగ్

మండలంలో ఒక్క టెండర్ ఓట్లు నమోదు

*సంస్థాన్‌నారాయణపురం, మే 13 ప్రభాతవార్త*





సంస్థాన్‌నారాయణపురం మండంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీ సమేతంగా సొంత ఊరు అయిన లింగవారిగూడెంలో ఓటు హక్కును వినియోగించున్నారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ నారాయణపురంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల వ్యాప_ంగా మొత్తం 39540 మంది ఓట్లకు గాను 33721 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 17175, మహిళలు 16546 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 85.28 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నారాయణపురంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నెం.100 లో చిలువేరు శ్రావణి భర్త సురేష్ అనే మహిళా ఓటరు ఓటు వేయాలని సదరు పోలింగ్ కేంద్రానికి వెళ్లింది. అప్పటికే ఓటు వేసినట్లు గుర్తించిన సిబ్బంది ఈ విషయాన్ని ఆర్ఓకు తెలియపర్చారు. విచారణ చేసిన ఆర్ఓ టెండర్ ఓటు వేయించారు.

# చౌటుప్పల్‌లో ప్రశాతంగా ముగిసిన పోలింగ్

*చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మండలంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప_ంగా మొత్తం 64213 మంది ఓట్లకు గాను 55042 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 27703, మహిళలు 27339 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 85.72 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు 75 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. చౌటుప్పల్‌లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డిరాజు -సంధ్య దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి తూప్రాన్‌పేటలో, జెడ్పీటిసి చిలుకూరి ప్రభార్‌రెడ్డి దండు మల్కాపురం గ్రామాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



సోమవారం జరిగిన నల్లగొండ పార్లమెంట్ ఎన్నిక కోదాడ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుండి మండలంలోని 16 గ్రామాలలోని పోలింగ్ బూత్‌ల వద్ద ప్రజలు బారులు తీరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీపడుతూ పార్లమెంట్ ఎన్నికలలో సైతం 75 శాతానికి పైగా నమోదు అయింది. ఇటీవల ప్రభుత్వం ప్రజలను యువ ఓటర్లను చైతన్య పరిచేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించడంతో చైతన్యం పొందిన యువకులు గతం కంటే ఎక్కువశాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఈ పోలింగ్ సాధ్యమైందని అధికారులు ప్రజలు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లు, తొగరాయి, ఎర్రవరం, రెడ్లకుంట, చిమిరియాల తదితర గ్రామాలలో 75శాతం పైగా ఓటింగ్ నమోదయింది. మధ్యాహ్నం వరకు కొంత మందకోడిగా సాగినప్పటికీ మధ్యాహ్నం తర్వాత అధిక శాతం ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి గుడిబండలో తమ ఓటు హక్కును వినియోగించుకోగా కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండ సతీష్ తమ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద గాని గ్రామంలో గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి పటిష్ట బందోబస్తును నిర్వహించారు.

# పోలింగ్ సెంటర్లను సందర్శించిన రాచకొండ సిపి తరుణ్ జోషి

*చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త*



ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీగా భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు రాచకొండ పోలీస్ కమిషనరేట్ సిపి తరుణ్ జోషి అన్నారు. సోమవారం పార్లమెంట్ సాదారణ ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మండలాల్లోని తూప్రాన్‌పేట, దండుమల్కాపురం, తంగడపల్లిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి తనిఖీలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు, భద్రతా చర్యలను ఆయన సమీక్షించారు. బందోబస్తుపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**- అసెంబ్లీ ఎన్నికల కన్నా తగ్గిన పర్సెంటేజ్**

**మంథని-ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ మంథని నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ఈ పోలింగ్ నిర్వాహణలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే తక్కువ శాతం పోలింగ్ నమోదయింది. మంథని నియోజకవర్గం దన్వాడలో మంత్రి శ్రీధర్‌బాబు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంథని పట్టణంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు తన ఓటు హక్కురు వినియోగించుకున్నారు. మద్యాహ్నం మూడు గంటల వరకు 56శాతం పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటలనుండి 9 గంటల వరకు జోరుగా నమోదు కాగా మద్యాహ్నం నుండి పోలింగ్ మందగించింది. చివరి గంటలో



పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లు బారులు తీరారు. ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. చివరి వరకు మంథని సెగ్మెంట్ లో 69.58 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ పూర్తి అయిన తర్వాత ఈవిఎంలను భద్రత వలయం జేఎన్టీయూలోని స్ట్రాంగ్ రూంకి తరలించారు.

# ముత్తారంలో ఎన్నికలు ప్రశాంతం

**- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ - 68.17శాతం పోలింగ్**

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 26 పోలింగ్ స్టేషన్లను అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తంగా 23,293 ఓటర్లకు గాను 15,880 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జరిగింది. ఉదయం నుంచే ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముత్తారం మండల కేంద్రంలోని 268, 269, 270, 271 పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సందర్శించి, పరిశీలించారు. కాగా సాయంత్రం 4గంటల వరకు జరిగిన పోలింగ్ అనంతరం మొత్తం



68.17శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు గట్టి పోలీసు బందోబస్తు చేపట్టారు. కాగా ముత్తారంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించిన సిపీ అభిషేక్ మొహంతి

**చొప్పదండి ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ఉన్న పలు సమస్యత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలనలో బాగంగా చొప్పదండిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలతో పాటు పలు ఇతర పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అబిషేక్ మొహంతి పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందిని ఎన్నిక ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద సమస్యలు ఉన్నట్లయితే దృష్టికి తీసుకురావాలన్నారు. ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే అందుబాటులో ఉండే సమీప అధికారులకు తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద గుమిగూడుట ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రకాష్ గౌడ్, ఎస్సై ఉపేంద్రచారి, మున్సిపల్ కమీషనర్ నాగరాజు పలువురి సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటేసిన కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగిందని రటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.. సోమవారం నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఉదయం 7.00 గంటలకు ముందే పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్దకు తరలివచ్చి క్యూలైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిఒల్లా కలెక్టర్ పమేలా సత్పతి దంపతులు సైతం ఉదయం వేళలోనే వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్ల కేంద్రంలోని కరీంనగర్ నగర పాలక సంస్థలో పోలింగ్ కేంద్రానికి చేరుకుని వారు ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.



# పెద్దపల్లి పార్లమెంట్ పోలింగ్ రామగుండంలో ప్రశాంతం

**- రామగుండంలో 61.5శాతం పోలింగ్ నమోదు - పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు**
**- ఉత్సాహంగా పాల్గొన్న నూతన ఓటర్లు, - ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు**
**- అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి పార్లమెంట్ పరిధి రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్‌లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. ఉదయం వేళ, సాయంత్రం వేళ ఓటు వేసేందుకు ఓటర్లు తరలివచ్చారు. మధ్యాహ్నం వేళ మందకోడిగా జరిగింది. సాయంత్రం 5 గంటల తరువాత ఎవ్వరినీ లోనికి అనుమతించ లేదు. పోలింగ్ కేంద్రంలో ఉన్న వారికే ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. కాగా రామగుండంలో సాయంత్రంగా పోలింగ్ ముగిసే సమయానికి 61.5శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్లో మొత్తం 2,19,723 మంది ఓటర్లలో 1,09,870 మంది స్త్రీలు, 1,09,826 మంది పురుషులు, ఇతరులు 27 మంది ఉండగా, వీరికి కోసం మొత్తం రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్‌లో 270 పోలింగ్



కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రంలో 1,224 మంది ఎన్నికల సిబ్బంది పోలింగ్ రోజు విధులు చేపట్టారు. అంతేగాకుండా ఈసారి 5,412 మంది నూతన యువ ఓటర్లకు ఓటు హక్కు రాగా వారు పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతేగాకుండా వృద్ధులు కూడా పోలింగ్ కేంద్రాలకు కాలినడక, వాహనాల ద్వారా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ 144 సెక్షన్ అమలు పరిచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గోదావరిఖని ఎసిపి మడత రమేష్ నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తును




చేపట్టారు. ఎన్టీపీసీ దీప్తి మహిళా సమితిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్, రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ బూత్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తన ఓటు హక్కును ఆమె సతీమణి స్నేహలతతో కలిసి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆయన సతీమణి మనాలీ ఠాకూర్ రామగుండం పట్టణంలోని అయోధ్య నగర్ 29వ పోలింగ్ కేంద్రంలో, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు రామగుండంలో, ఎన్టీపీసీ దీప్తి మహిళా సమితి భవనంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# కట్ట లింగంపేటలో మొరాయించిన ఈవీఎం

**- రెండు గంటలు నిలిచిపోయిన పోలింగ్**





**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో ఈవిఎం మోరాయించడంతో రెండు గంటల పాటు పోలింగ్ నిలిచిపోయింది. కట్టలింగపేంట 101 పోలింగ్ కేంద్రంలో ఈవిఎం మొరాయించడంతో ఓటర్లుతీవ్ర ఇబ్బందుల ఎదుర్కొన్నారు. మర్రిగడ్డ గ్రామంలో 111 పోలింగ్ కేంద్రంలో అరగంట సేపు ఈవిఎం మొరాయించడంతో పోలింగ్ నిలిచిపోయింది. ఈవిఎంలు మొరాయించడంతో సెక్టోరియల్ అధికారులు టెక్నిషియన్లను తెప్పించి సరి చేయించగా, బాగు కాకపోవడంతో కట్టలింగంపేట గ్రామంలో నూతన ఈవిఎంలు ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులు మళ్లీ నూతన ఈవిఎంలు ఏర్పాటు చేసి పోలింగ్‌ను యథావిధిగా నిర్వహించారు. కట్టలింగంపేట గ్రామంలో రెండు గంటల పాటు ఈవిఎం మొరాయించడంతో ఎండల ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ఓటర్లు పోలింగ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చొప్పదండి నియోజకవర్గంలో 75.71 శాతం పోలింగ్

**- పలువురి ఒట్లు గల్లంతు - 154 పోలింగ్ కేంద్రంలో దొంగ ఓటు**



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చొప్పదండి, రామడుగు, గంగాదర, బోయినిపల్లి, కొడిమ్యాల, మల్యాల మండలాలలో 75.71 పోలింగ్ శాతం నమోదైంది. చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట గ్రామములో 123 పోలింగ్ సెంటర్‌లో వివిఎం ప్యాడు మోరయించడంతో గంటన్నర పోలింగ్ నిలిపివేసినట్లు సమాచారం. అలాగే చొప్పదండి పట్టణంలోని 154 పోలింగ్ బూత్‌లో షేక్ మైముద అనేమహిళా ఓటు వేయడానికి వెళ్లగా అప్పటికే ఓటు వేశారని పిఒ తెలపడంతో అమే ఒకసారిగా కంగు తిన్నది. నేను ఓటు వేయలేదని మొర పెట్టుకున్న ఫలితం లేకపోయింది. అదే సందర్భంలో కరీంనగర్ సిపి అభిషేక్ మెహంతా సందర్శనకు రావడంతో ఈ విషయాన్ని సిపి దృష్టికి తీసుకువెళ్లింది. నియోజక వర్గంలో పలు పోలింగ్ కేంద్రాలలో పలువురి ఒట్లు గల్లంతయ్యాయి. శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నామని ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఓటు ఎలా గల్లంతౌతుందని పలువురు ప్రశ్నించారు.